


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## పన్నుల్లో వాటాతో ఏపీ అభివృద్ధికి ఊతం

రాష్ట్రానికి రూ.4,597 కోట్లు కేటాయింపు - ప్రధానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు

5



# ఏపీ, ఆస్ట్రేలియా మధ్య నాలుగు ఒప్పందాలు

- సత్ఫలితాలు ఇచ్చిన లోకేష్ పర్యటన
- ఐఐటీ తిరుపతిలో సోలార్ తయారీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- సమ్మిళిత విద్య, నైపుణ్యాభివృద్ధి, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగస్వామ్యం
- లోకేష్ సమక్షంలో ఎంవోయూలు
- అనంతరం సీఎంను కలిసిన ప్రతినిధి బృందం

2



ఆంధ్రప్రదేశ్-ఆస్ట్రేలియా భాగస్వామ్యంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, సమ్మి ళిత విద్య, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి నాలుగు కీలక రంగాల్లో ఏపీ ప్రభుత్వం నాలుగు వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. శనివారం ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్, ఆస్ట్రేలియా మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో ఎంవోయూలపై ఇరుపక్షాల ప్రతినిధులు సంత కాలు చేశారు. ఇటీవల లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన సత్ఫలితాలను ఇచ్చింది. అనంతరం ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలుసుకుంది. వారిని సీఎం సత్కరించి అరకు కాఫీని, ప్రత్యేక జ్ఞాపికను బహూకరించారు.

# ఉత్తరాంధ్రలో జోష్



- భోగాపురం సభ గ్రాండ్ సక్సెస్
- కీలక సమయంలో చంద్రబాబు రాజనీతి
- భిన్నమైన రాజకీయ పరిస్థితుల్లో
- మోదీకి అండగా నిలుస్తూ ప్రసంగం
- మిత్రధర్మాన్ని పాటిస్తూ బాసటగా చాతుర్యం
- రైట్ టైమ్..రైట్ లీడర్ అంటూ కితాబు
- స్టాండింగ్ ఓవేషన్‌తో సంఘీభావం
- రాష్ట్ర, దేశ ప్రయోజనాలు, సుస్థిర ప్రభుత్వాలు
- ముఖ్యమనే సందేశం దూరదృష్టికి నిదర్శనం

4

ఉత్తరాంధ్ర దశ దిశ మార్చే అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం ఆ ప్రాంత వాసుల్లో జోష్ నింపింది. లక్షలాదిగా తరలివచ్చిన జనంతో పండుగ వాతావరణంలా కార్యక్రమం జరగడం కూటమి ప్రభుత్వం చేసిన మేలుపై ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న ఆదరణకు నిదర్శనం. దేశంలో భిన్నమైన  పరిస్థితులు ఉన్న సమయంలో తన ప్రసంగం ద్వారా సమాజా నికి ఒక మేసేజ్ ఇచ్చారు. ఎన్డీయేలో నమ్మకమైన, కీలకమైన రాజకీయ నేతగా కీలక సమయంలో మోదీకి అండగా నిలుస్తూ  రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం ప్రజలకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తూ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.

# పొగాకు రైతులకు భారీ సహాయ ప్యాకేజీ



- ప్రతి రైతుకు రూ.50 వేల వడ్డీ లేని రుణాలు
- కేంద్ర రుణ పథకం వర్తింపునకు అంగీకారం
- సుమారు 50 వేల మందికి ప్రయోజనం
- కిలోకు రూ.10 ఏపీ ప్రభుత్వ ప్రోత్సాహకం
- నేటి నుంచే సహాయ ప్యాకేజీ అమలు
- కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

6

పొగాకు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీపి కబురు చెప్పాయి. ప్రతి రైతుకు రూ.50 వేల వడ్డీ లేని రుణాలను రెండేళ్లలో చెల్లించేందుకు కేంద్రం అంగీకరించింది. సుమారు 50 వేల మంది రైతులకు కేంద్ర రుణ పథకం అమలు కానుంది. ఈ భారీ సహాయ ప్యాకేజీ పథకం ద్వారా రాష్ట్రంలోని పొగాకు రైతులకు రూ.250 కోట్ల కేంద్ర రుణ సాయం అందనుంది. అలాగే లో, ఆఫ్ స్టైల్ రకాల పొగాకుకు కిలోకు రూ.10 ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహకం ద్వారా సుమారు రూ.100 కోట్ల ఆర్థిక సహాయం అందజేస్తుంది. సోమవారం నుంచే ఈ సహాయ ప్యాకేజీ అమల్లోకి వస్తుందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గత ఏడాది రూ.146 కోట్లతో బ్లాక్ బర్లీ రకం పొగాకును కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిందని వెల్లడించారు.

## పరాకాష్టకు చేరిన

# గొడ్డలిపార్టీ అరాచకాలు

- వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్ష ఆగడాలు
- దళిత మహిళ ఇంటిపై దాడిచేసి
- వస్త్రాలు చించి వేసి అనుచరులతో దాష్టీకం
- 15 మంది అరెస్ట్..14 రోజుల రిమాండ్



4

# తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు ప్రారంభం

- 130 రైతుబజార్లు, 500 రైస్‌మిల్లర్స్ కౌంటర్లు
- త్వరలో కందిపప్పు, పామాయిల్ పంపిణీకి చర్యలు
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకే బియ్యం విక్రయ కేంద్రా లు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. సామాన్యుడికి అండగా నిలవాలన్న ఉద్దేశం తో కూటమి ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 130 రైతు బజార్లు, 500 రైస్ మిల్లుల ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యం అమ్మకాలను ప్రారంభించారు. విజయవాడ ఏపీఐఐసీ రైతు బజార్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ లాంఛనంగా ప్రారంభించారు.





# ఏపీ, ఆస్ట్రేలియా మధ్య నాలుగు ఒప్పందాలు

- సత్ఫలితాలు ఇచ్చిన లోకేష్ పర్యటన
- ఐఐటీ తిరుపతిలో సోలార్ తయారీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- సమ్మిళిత విద్య, నైపుణ్యాభివృద్ధి, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగస్వామ్యం
- లోకేష్, ఆస్ట్రేలియా మంత్రి సమక్షంలో ఎంవోయూలు
- అనంతరం సీఎంను కలిసిన ప్రతినిధి బృందం





అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్–ఆస్ట్రేలియా భాగస్వా మ్యంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. క్లీన్ ఎనర్జీ, అడ్వా న్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, సమ్మిళిత విద్య, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో భారత్–ఆస్ట్రేలి యా సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఆస్ట్రేలియా లోని ప్రముఖ విద్య, పరిశోధన, పారిశ్రామిక సంస్థలతో ఏపీ ప్రభుత్వం నాలుగు వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు కుదుర్చు కుంది. శనివారం ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అంతర్జాతీయ అభివృద్ధి, బహుళ సాంస్కృతిక వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో ఎంవోయూలపై ఇరుపక్షాల ప్రతినిధులు సంతకాలు చేశారు.

### లోకేష్ ఆస్ట్రేలియా టూర్‌తో సత్ఫలితాలు

మంత్రి నారా లోకేష్ ఇటీవల ఆస్ట్రేలియాలో పర్యటించారు. అక్కడి విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమల ప్రతి నిధులతో జరిపారు. ఏపీకి రావాలని ఆస్ట్రేలియా ప్రభుత్వానికి ఆహ్వానం పలికారు. ఏపీలో అవకాశాలు, ఇస్తున్న రాయితీలను వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. లోకేష్ ప్రతిపాదనల కు ఆస్ట్రేలియా ప్రతినిధులు అప్పుడే సానుకూలంగా స్పందించా రు. నేడు ఇరుపక్షాల ప్రతినిధులు ఎంవోయూలు కుదుర్చుకున్నా రు. లోకేష్ ఆస్ట్రేలియా టూర్ వల్లే ఇది సాధ్యమైంది.

### ఐఐటీ తిరుపతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్

ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్, ఐఐటీ తిరుపతి, ఆస్ట్రేలియాలోని సిడ్నీకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ కలిసి ఐఐటీ తిరుపతిలో సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను సోలార్ తయారీ పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞాన వాణిజ్యీకరణకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యం గా పెట్టుకున్నారు. ప్రతిపాదిత సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అధునా తన సోలార్ పీవీ తయారీ, సోలార్ ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన పరి శోధనలు, అధ్యాపకుల సామర్థ్య అభివృద్ధి, ప్రత్యేక శిక్షణా కార్యక్ర మాలపై దృష్టి సారించనున్నారు. సోలార్ ఫోటోవోల్టాయిక్ తయా రీ, సర్క్యులారిటీ రంగాల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా డిగ్రీయేతర విద్య, శిక్షణా కార్యక్రమాలు రూపొందించడం, అభివృ ద్ధి చేయడం, అమలు చేయడంలో యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్

(తరువాయి 3లో.. )



# ఏపీ, ఆస్ట్రేలియా మధ్య నాలుగు ఒప్పందాలు

(2వ పేజీ తరువాయి.. )

తన సహకారాన్ని అందించనుంది. సోలార్ సెల్ డివైజ్ ఫిజిక్స్, సోలార్ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్, క్యారెక్టరైజేషన్, రిలయ బిలిటీ ఇంజనీరింగ్, రీసైక్లింగ్, భద్రత, నిర్వహణ, ఇన్ గాట్ తయారీ, వాఫరింగ్ సాంకేతికతలు వంటి అంశాలపై కరిక్యులమ్, లెర్నింగ్ మెటీరియల్స్, అసెస్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్, ట్రైనింగ్ కంటెంట్‌ను రూపొందించనుంది.

**సమ్మిళత విద్య బలోపేతం కోసం**

యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్, శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష సంయుక్తంగా సమ్మిళిత విద్యను బలోపేతం చేసేందుకు మరో ఎంవోయూ చేసుకున్నాయి. ఆటిజం, ఇతర న్యూరోడైవర్స్ విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ భాగ స్వామ్యం ప్రధాన లక్ష్యం. స్పెషల్ ఎడ్యుకేటర్స్‌కు ప్రత్యేక శిక్షణ, సాధారణ ఉపాధ్యాయులకు శాస్త్రీయ ఆధారిత శిక్షణ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల అవసరాలకు అనుగుణమైన బోధనా వనరుల రూపకల్పన చేపట్టనున్నారు.

**విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం పైలట్ ప్రాజెక్ట్**

మూడో ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా రాష్ట్రంలోని ఎంపిక చేసిన ఉన్నత విద్యాసంస్థ ల్లో సాంకేతిక ఆధారిత విద్యార్థుల మానసిక ఆరోగ్యం, సమగ్ర శ్రేయస్సుకు తోడ్పాటునందించే పైలట్



ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఈ వేదిక ద్వారా విద్యార్థులు తమ గోప్యతకు భంగం కలగకుండా మానసిక ఆరోగ్య సమాచార వనరులు, వెల్‌నెస్ అసెస్‌మెంట్ టూల్స్, వర్చువల్ కౌన్సెలింగ్ సేవలను పొందగలుగుతారు. పైలట్ కార్యక్రమంలో పాల్గొనే విద్యాసంస్థలకు ఉచితంగా అమలు చేయనున్నారు.

**వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధికి డీఎల్ఎస్‌తో ఒప్పందం**

ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్ వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, అంతర్జా తీయ ఉపాధి అవకాశాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణ మైన శిక్షణా కార్యక్రమాల్లో పరస్పర సహకారాన్ని అందించడానికి 4వ ఎంవోయూ జరిగింది. ఉపాధి అవకాశాలను మెరుగుపరచ డం, ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ అందించడం, విద్యాసంస్థలు-పరిశ్ర మల మధ్య బలమైన అనుసంధానం ఏర్పరచడం ఈ భాగస్వా మ్యం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి.

**సీఎం చంద్రబాబును కలిసిన బృందం**

ఎంవోయూలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అంతర్జాతీయ అభివృద్ధి, బహుళ సాంస్కృతిక వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్ సహా ఇతర ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలుసు కుంది. ఈ సందర్భంగా దేశం, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ని, ఏపీలో గల విస్తృత అవకాశాలను సీఎం వారికి వివరించారు. అనంతరం జూలియన్ హిల్‌ను శాలువాతో సత్కరించి అరకు కాఫీని, ప్రత్యేక జ్ఞాపికను బహూకరించారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ తమీమ్ అన్సారియా, రాష్ట్ర ఉన్నత విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ ఎండీ గణేష్‌కుమార్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ సత్యనారాయణ్, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమా, చెన్నైలో ఆస్ట్రే లియా కాన్సుల్ జనరల్ సిలై జాకీ, సహాయ కార్యదర్శి డామియన్ ఒలివర్, మంత్రి సలహాదారు జార్జ్ థివియోస్, హోమ్ అఫైర్స్ రీజనల్ డైరెక్టర్ స్టీవెన్ స్టీవెన్ బిడిల్, ప్రథమ కార్యదర్శి అలిసన్ మస్ గ్రోవ్, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ ప్రో వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ లీసా జాంబర్లాన్, రీబౌండ్ వ్యవస్థాపకులు టాడ్ కింగ్, డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ మేనే జర్ మ్యాక్సిమిలియన్ మెక్ కలఫ్ పాల్గొన్నారు.













చైతన్యరథం



# ఉత్తరాంధ్రలో జోష్

**- భోగాపురం సభ గ్రాండ్ సక్సెస్ -**

- కీలక సమయంలో చంద్రబాబు రాజనీతి
- భిన్నమైన రాజకీయ పరిస్థితుల్లో మోదీకి అండగా నిలుస్తూ ప్రసంగం
- మిత్రధర్మాన్ని పాటిస్తూ బాసటగా చాతుర్యం
- రైట్ టైమ్..రైట్ లీడర్ అంటూ కితాబు
- స్టాండింగ్ ఓవేషన్‌తో సంఘీభావం
- రాష్ట్ర, దేశ ప్రయోజనాలు, సుస్థిర ప్రభుత్వాలు ముఖ్యమనే సందేశం దూరదృష్టికి నిదర్శనం

అమరావతి (చైతన్యరథం): ఉత్తరాంధ్ర దశ దిశ మార్చే అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం ఆ ప్రాంత వాసుల్లో జోష్ నింపింది. లక్షలాదిగా తరలివచ్చిన జనంతో పండుగ వాతావరణంలా కార్యక్రమం జరగడం కూటమి ప్రభుత్వం చేసిన మేలుపై ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న ఆదరణకు నిదర్శనం. అదే సమయంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే కాకుండా.. రాష్ట్రంలో ఈ అంశంపై జరిగిన ఎన్నడూ లేని విధంగా చర్చ జరగడం విశేషం. ప్రధాని పర్యటన, విమానాశ్రయ ప్రారంభోత్స వాన్ని గ్రాండ్ సక్సెస్ చేయడమే కాకుండా కీలకమైన సమయంలో సీఎం చంద్రబాబు రాజనీతి చాటుకున్నారు. దేశంలో భిన్నమైన పరిస్థితులు ఉన్న సమయంలో తన ప్రసంగం ద్వారా సమాజానికి ఒక మేసేజ్ ఇచ్చారు. ఎన్డీయేలో నమ్మకమైన, కీలకమైన రాజకీ య నేతగా కీలక సమయంలో మోదీకి అండగా నిలుస్తూ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.

### భోగాపురం వేదికగా చాతుర్యం

భోగాపురం ఎయిర్ పోర్టుకు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేసింది నేను...ఇప్పుడు పూర్తి చేసి గుమ్మడి కాయ కట్టింది నేనే.. ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర ఉత్తమాంధ్రగా దశ, దిశ తిరగనుంద ని చంద్రబాబు తన ప్రసంగంలో చెప్పారు. ఆయన చెప్పినట్లు శంషాబాద్ హైదరాబాద్ దశ దిశను ఎలా మార్చిందో.. ఇక్కడ ఉత్తరాంధ్ర అభివృద్ధిలో రానున్న రోజుల్లో ఈ ఎయిర్‌పోర్టు కీలకం కానుంది. దీంతో ప్రారంభ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధాని మోదీని ఆహ్వానించి లక్షల మంది సమక్షంలో ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించారు. దీని వల్ల పెద్ద ప్రాజెక్టు పూర్తి చేసిన పేరు రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుంది. అయితే ఇదే సభను ప్రధాని మోదీ ఇమేజ్ పెంచేలా చంద్రబాబు వ్యూహరచన చేసి అమలు చేశారు. 12 ఏళ్లుగా తిరుగులేని నేత గా ఉన్న మోదీపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న సమయంలో మోదీ రాష్ట్ర పర్యటనకు వచ్చారు. దీంతో సీఎం చంద్రబాబు అత్యంత ముఖ్యమైన పర్యటనగా దీన్ని భావించారు. వేల మంది తో థింసా నృత్యంతో స్వాగతం నుంచి సభలో ఆయన ప్రసంగం లో ప్రస్తావించిన అంశాల వరకు మోదీ గౌరవం మరింత పెంచే లా వ్యవహరించారు. ప్రధాని మోదీకి ఘన స్వాగతం ద్వారా జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించారు. మోదీ క్రేజ్ తగ్గలేదు అని పరోక్షంగా ఈ కార్యక్రమం ద్వారా దేశానికి వివరించారు.

### సరైన సమయంలో సరైన నేత

ఇకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రసంగంలో 12 ఏళ్లుగా ప్రధాని మోదీ సాధించిన విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావిం చారు. మోదీ ఎందుకు గొప్ప అనే విషయాన్ని వివరించారు. కేంద్రం అందిస్తున్న సహకారం, రాష్ట్రంలో పోలవరం, అమరావ తి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి అంశాలను గుర్తు చేస్తూ మోదీకి థ్యాంక్స్ చెప్పారు. ఏకంగా స్టాండింగ్ ఓవియేషన్‌తో ప్రధాని మోదీకి ప్రజలు థ్యాంక్స్ చెప్పారు. వాస్తవంగా రెండేళ్లలో రాష్ట్రం ఈ స్థాయికి రావడానికి ప్రధాని మోదీ చేసిన సాయం ఎంతో ఉపయోగపడింది. దీంతో ఆ విషయాల ద్వారా మోదీని చంద్రబాబు కీర్తించారు. అంతేకాకుండా 25 ఏళ్లుగా ముఖ్యమం త్రిగా, ప్రధానిగా మోదీ చేసిన విజయాలను, అంతర్జాతీయ స్థాయి లో భారత్‌కు పేరు తెచ్చిన వైనాన్ని వివరించి 'మోదీ ది గ్రేట్' అని బలంగా చెప్పారు. ప్రధానిపై ప్రతిపక్షాలు విరుచు కుపడుతున్న సమయంలో భాగస్వామ్య పార్టీ ముఖ్యమంత్రిగా ఆయనకు అండగా నిలిచారు. మోదీ దేశానికి సరైన సమయంలో సరైన నేత అని చెప్పుకొచ్చారు. ఎటువంటి బేషజాలకు పోకుండా ఓపెన్ మైండ్‌తో చెప్పాలనుకుంది చెప్పారు.

### ఎన్డీయేలో విలువైన భాగస్వామి

మోదీని బలపరచడం అంటే దేశాన్ని బలపరచడం అని నేరుగా వ్యాఖ్యానించారు. విమర్శలు చేసే వాళ్లు ఆలోచించుకోవాలని కూడా చంద్రబాబు ప్రసంగంలో చెప్పారు. తద్వారా కీలకమైన సమయంలో, క్లిష్ట పరిస్థితిలో అండగా నిలిచి నమ్మకమైన భాగ స్వామి అని నిరూపించుకున్నారు.

ట్రస్ట్ పాలిటిక్స్‌కు నిదర్శనంగా నిలిచారు. ఈ రోజు సభలో ప్రసంగం ద్వారా చంద్రబాబు ఇచ్చిన మెసేజ్ అయన రాజనీతి చాటిచెపుతుంది. ఎక్కువగా పొగిడేశారు అని ప్రతిపక్ష నేతల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నా దేశ సంక్షేమం కోసం మోదీకి అండగా నిలిచి నిజమైన రాజనీతిజ్ఞుడి లా వ్యవహరించారు. తద్వారా రాష్ట్రానికి రానున్న రోజుల్లో కూడా కేంద్రం నుంచి మరింత సహకరించే వాతావరణం కల్పించారు. వాస్తవంగా ఈ అంశాలు బీజేపీ ముఖ్యమంత్రులు, ఇతర నేతలు చేస్తే అంత చర్చ అయ్యే అవకాశం లేదు. దేశంలో 48 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉండి, కీలక పాలసీల్లో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు లాంటి నేత చేసిన వ్యాఖ్యలు కాబట్టి ఎన్డీయేకు బలా న్ని ఇస్తాయి. ఏదిఏమైనా కీలకమైన సమయంలో జరిగిన ఎయిర్ పోర్ట్ ప్రారంభ సభలో చంద్రబాబ తన విధేయతను, అభిమానాన్ని చాటుకున్నారు. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో దేశంలో క్రెడి బిలిటీ ఉన్న నేతగా గుర్తింపు పొందిన ఆయన ఈ అంశంలో మరో మెట్టు ఎక్కారనడంలో ఎటువంటి సందేహమూ లేదు. రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం ప్రజలకు ఒక గొప్ప సందేశాన్ని పంపే ప్రయత్నం చేశారు.




# పరాకాష్టకు చేరిన గొడ్డలిపార్టీ అరాచకాలు

- వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్ష ఆగడాలు
- దళిత మహిళ ఇంటిపై దాడిచేసి
- వస్త్రాలు చించి వేసి అనుచరులతో దాష్టీకం
- 15 మంది అరెస్ట్..14 రోజుల రిమాండ్



కర్నూలు (చైతన్యరథం): ఆలూరు నియోజకవర్గం సంగాల, నేమకల్లులో ఎస్సీ వర్గానికి చెందిన ఒక వ్యక్తి ఇంటిపై దాడి చేసి ఆయన భార్యపై దౌర్జన్యం చేసి..వస్త్రాలు చించిన కేసులో ఎమ్మెల్యే విరూపాక్షి సహా మొత్తం 15 మంది అరెస్టు అయ్యారు. వారిని ఆలూరు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించారు. ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో ఒక పార్టీ నాయకుడు గిరి... మరొక పార్టీ నాయకులైన గురునాథ్, శివ, నాగరాజు (ఎస్సీ మాదిగ)లను అసభ్య పదజాలంతో మాట్లాడారు. ఎందుకు అలా మాట్లాడావని నాగరాజు ప్రశ్నించినందుకు గిరి ఎమ్మెల్యే విరూపాక్షికి ఫోన్ చేయగా ఎమ్మెల్యే తన అనుచరులతో కలిసి సుమారు 10 కార్లలో అక్కడకు చేరుకున్నారు. నాగరాజు ఇంటిలోకి దౌర్జన్యంగా చొరబ డి ఎమ్మెల్యే సమక్షంలోనే ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారు. ఈ దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన నాగరాజు భార్య సుచిత్రపై చేయిచేసుకుని ఒంటిపై వస్త్రాన్ని చింపేశారు. అలాగే వారిని వారించబోయిన రాజశేఖర్, నాగరాజు అన్నపై కూడా విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ విషయం తెలుసుకుని పరామర్శించడానికి వచ్చిన స్థానిక నాయకుడు కొండ పురుషోత్తం కారును ధ్వంసం చేశారు. ఈ ఘటనలో గాయపడిన బాధితులను చికిత్స నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీ సులు నిందితులను అరెస్టు చేశారు. ఎంతటి రాజకీయ నాయ కుడైనా చట్టం ముందు అందరూ సమానమే అన్న సందేశాన్ని కూటమి ప్రభుత్వం స్పష్టంగా ఇస్తోంది. ఇందుకు నిదర్శనమే ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షిపై నమోదైన కేసులో 15 మందికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడం. దళిత మహి ళపై దాడి, కులదూషణ, బెదిరింపుల వంటి ఆరోపణలు అత్యంత తీవ్రమైనవి. బాధితురాలు న్యాయం కోసం ముందుకురావడం, పోలీసులు కేసు నమోదు చేయడం, కోర్టు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యంలో వ్యవస్థలు ఎలా పనిచేయాలో చూపిస్తోంది. మహిళలపై దాడులు, దళితులపై దౌర్జన్యాలు, రౌడీయిజానికి ఎలాంటి రక్షణ ఉండదు. అదే కూటమి ప్రభుత్వ పాలనకు నిదర్శనం.



# పన్నుల్లో వాటాతో ఏపీ అభివృద్ధికి ఊతం

- **రాష్ట్రానికి రూ.4,597 కోట్ల కేటాయింపు**
- **ప్రధాని, ఆర్థికమంత్రికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రానికి పన్నుల వాటా కేటాయిం పుపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన విడుదలయ్యే పన్నుల వాటాతో పాటు అదనంగా రూ.4,597 కోట్ల పన్నుల వాటాను కేటాయించినందుకు ప్రధాని, కేంద్ర ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్ వేదికగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన పన్నుల వాటా కేటాయింపుతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలం చేకూరుస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల తరపున ప్రధాని, కేంద్ర ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదనపు పన్నుల వాటా విడుదలతో రాష్ట్రంలో అభి వృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతాయని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి నిరంతరం అందిస్తున్న సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతో దోహద పడుతోందని పేర్కొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనపై 100 వీక్స్ కార్యక్రమం





## ప్రధాని మోదీకి లోకేష్ కృతజ్ఞతలు

అమరావతి (చైతన్యరథం): మత్తు రహిత సమాజమే లక్ష్యంగా నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ప్రారం భించిన ప్రధాని మోదీకి మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

డ్రగ్స్ నిర్మూలనపై దేశవ్యాప్తంగా 100 వారాలు కార్యక్రమాన్ని జాతీయ ఉద్యమంగా నిర్వహించాలని ప్రధాని ఇచ్చిన పిలుపుతో ఈ జాతీయ ఉద్యమంలో అందరం భాగం అవుదామని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో ఎన్నో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాం. ఈగల్ అనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సమాజ భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం అలుపెరుగని కృషి చేస్తున్నామని గుర్తుచేశారు.

# పింగళి వెంకయ్య 150వ జయంతి

## సీఎం చంద్రబాబు, లోకేష్ నివాళి



అమరావతి(చైతన్యరథం): జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 150వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు, మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో నివాళులర్పించారు. జాతీయ పతాకాన్ని రూపుదిద్ది అశేష భారతావనిలో దేశభక్తి ఇను మడింపజేసి.. జాతిపిత ఆత్మీయాభిమానాలు సొంతం చేసుకున్న పింగళి వెంకయ్య చరితార్థుడని కొనియాడారు. దేశ భక్తునిగా భారత జాతికి ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని ప్రశం సిస్తూ ఆ మహనీయుని స్మృతికి నివాళులర్పించారు. జాతీయ పతాకం రూపకల్పనతో కోట్లాది మంది భారతీయులను ఒకే తాటిపైకి తీసుకువచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి పింగళి వెంకయ్య తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

# ప్రారంభోత్సవం రోజే ప్రైవేటు విమానాలు

***- భోగాపురం రన్‌వేపై ప్రైవేటు ఫ్లైట్స్, హెలికాప్టర్లు -***

భోగాపురం(చైతన్యరథం): భోగాపురంలో అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం ప్రారంభోత్సవం రోజే రన్‌వే పలు ప్రైవేటు విమా నాలు, హెలికాప్టర్లతో సందడిగా కనిపించింది. ప్రధాని నేవీకి చెందిన ప్రత్యేక విమానంలో భోగాపురం వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వేర్వేరుగా హెలికాప్టర్ల లో వచ్చారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చార్టర్డ్ ఫ్లైట్ లో ఇక్కడి నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి జీఎంఆర్ గ్రూపు ఆహ్వానించిన వ్యాపార ప్రము ఖులు హెలికాప్టర్లు, ప్రైవేటు విమానాల్లో వచ్చారు. శనివారం ఒక్కరోజే సుమారు 10 వరకు విమానాలు, హెలికాప్టర్లు వచ్చాయని సమాచారం. ఈ నెల 17 నుంచి అధికారికంగా విమా నాల రాకపోకలు, వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.



# ప్రజోపయోగ పనుల్లో నిర్లక్ష్యం సహించం

- **బాధ్యులైన అధికారులపై చర్యలు తప్పవు**
- **మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ**
- **పాలకొల్లులో పలు అభివృద్ధి పనులు పరిశీలన**



పాలకొల్లు (చైతన్యరథం): ప్రజోపయోగ పనుల విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలో నియోజకవర్గ కేంద్రం పాలకొల్లు పట్టణంలో రూ .1 కోటి 93 లక్షలతో నిర్మాణంలో ఉన్న ముస్లిం షాదీఖానా ఫస్ట్ ఫ్లోర్ స్లాబ్ నిర్మాణ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. స్లాబ్ నిర్మాణ పనికి సంబంధించి శ్రామికులు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న నిచ్చెన ఎక్కి మరీ జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడ కార్మికులతో కొద్దిసేపు మాట్లాడారు. సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో రూ.75 లక్షలతో చేపట్టిన పనులను పరిశీలించారు. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతాల్లో జరుగుతున్న పనులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అక్కడ ఖాళీ స్థలంలో డంపింగ్ యార్డ్‌లో వ్యర్థమట్టిని వేయటంపై పబ్లిక్ హెల్త్ డిఇఇ , సంబంధిత ఏజెన్సీ ప్రతినిధి పై సీరియస్ అయ్యారు. డంపింగ్ యార్డ్ లో ప్రాసెసింగ్ చేసిన మట్టిని, ఆ పైన బ్లాక్ మట్టి, పైన ఎర్ర మట్టితో పూడిక జరగాలంటూ గతంలో చెప్పానని, అయినప్పటికీ వ్యర్థ మట్టిని ఎందుకు వేసారని ప్రశ్నించారు. వెంటనే ఆ మట్టిని తొలగించాలని ఆదేశించారు. అక్కడే ఆర్డీవో దాసిరాజుకు పనులు సవ్యంగా జరిగేలా దగ్గరుండి పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు.

**పనులు సక్రమంగా చేయాలి**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ప్రజలకు ఉపయోగపడేలా కష్టపడి నిధులు మంజూరు చేయిస్తున్న పనుల్లో నిర్లక్ష్యం సహించబోమని మంత్రి స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో స్థల పూడిక పేరుతో వ్యర్థాలతో కూడిన మట్టిని వేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టిన మంత్రి ఈ విషయాన్ని మున్సిపల్ శాఖ మంత్రి సెక్రటరీ, మున్సిపల్ ఈఎన్‌సి, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి రూ.12.60 కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ, అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయిందన్నారు. ఇప్పటికే జరిగిన పనుల్లోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో ప్రారంభోత్సవానికి ముందే గోడలు బీటలు వారడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దేలా దృష్టి పెట్టామన్నారు. రూ.కోటి 50 లక్షలతో ఆసుపత్రి ప్రాంగణాన్ని ఆహ్లాదకరంగా మార్చేలా సుందరీకరణ పనులు చేపట్టామన్నారు. ముస్లిం షాదీ ఖానా నిర్మాణాన్ని సుందరీకరణతో పాటు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో నరసాపురం ఆర్డీవో దాసి రాజు, మున్సిపల్ కమిషనర్ డీ కిరణ్ కుమార్, పబ్లిక్ హెల్త్ డీఈఈ విజయ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధురి, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ధి, చినిమిల్లి గణపతి, సురేష్, మహమ్మద్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు భారీ సహాయ ప్యాకేజీ

- ప్రతి రైతుకు రూ.50 వేల వడ్డీ లేని రుణాలు
- కేంద్ర రుణ పథకం వర్తింపునకు అంగీకారం
- సుమారు 50 వేల మందికి ప్రయోజనం
- కిలోకు రూ.10 ఏపీ ప్రభుత్వ ప్రోత్సాహకం
- నేటి నుంచే సహాయ ప్యాకేజీ అమలు
- కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్




అమరావతి (చైతన్యరథం): పొగాకు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీపి కబురు చెప్పాయి. ప్రతి రైతుకు రూ.50 వేల వడ్డీ లేని రుణాలను రెండేళ్లలో చెల్లించేందుకు కేంద్రం అంగీకరిం చింది. సుమారు 50 వేల మంది రైతులకు కేంద్ర రుణ పథకం వర్తిస్తుందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ భారీ సహాయ ప్యాకేజీ పథకం ద్వారా రాష్ట్రంలోని పొగాకు రైతులకు రూ.250 కోట్ల కేంద్ర రుణ సాయం అందజేయను న్నట్లు వెల్లడించారు. అలాగే లో, ఆఫ్ గ్రేడ్ రకాల పొగాకుకు కిలోకు రూ.10 ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు వివరించా రు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.100 కోట్ల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. బ్రైట్ రకానికి– రూ.230, మీడియం రకానికి – రూ.190, లో రకానికి – రూ.110, ఆఫ్ గ్రేడ్ రకానికి – రూ.130 కనీస కొనుగోలు ధరకు ఎగుమతిదా రులు అంగీకరించినట్లు వెల్లడించారు. రైతుల ఖాతాల్లో నేరుగా రాష్ట్ర ప్రోత్సాహక నగదు జమ అవుతుందని తెలిపారు. సోమవా రం నుంచే ఈ సహాయ ప్యాకేజీ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. గత ఏడాది రూ.146 కోట్లతో బ్లాక్ బర్లీ రకం పొగాకు ను కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిందని వెల్లడించారు.

### కూటమి ప్రభుత్వంలోనే భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు

భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు కూటమి ప్రభుత్వంలోనే పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. ఈ ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన 7 రోడ్లలో 5 రోడ్లు పూర్తి అయ్యాయని వివరించారు. అభివృద్ధి ప్రాజెక్టులపై రాజకీయాలు కాకుండా ప్రజా ప్రయోజనాలపై చర్చ జరగాలని సూచించారు. ఏపీకి మంచి ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ కావాలని చంద్రబాబు ఆలోచించారని తెలిపారు. ఈ విమా నాశ్రయానికి కావాల్సిన భూమిని సేకరించి నిర్మాణాన్ని పూర్తి చేశారని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ టెండర్లకు పిలిచినప్పుడు జీఎంఆర్ ఏపీ మీద ఉన్న ప్రేమతో హై బిడ్డింగ్ వేసి మరి టెండర్ దక్కించుకుందని తెలిపారు. ఈ విమానాశ్రయం నుంచి 20 వేల టన్నులను ఎక్స్‌పోర్ట్ చేయొచ్చని వెల్లడించారు. ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి 60 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణం చేసే విధంగా ఏర్పాటు చేశామని వివరించారు. ఏడు రెట్ల ప్రయాణికులు పెరిగి న ఇక్కడి నుంచి వెళ్లే విధంగా భోగాపురం విమానాశ్రయం నిర్మించామని వెల్లడించారు.

### చంద్రబాబు 2200 ఎకరాల భూసేకరణ చేశారు

జగన్‌రెడ్డి అధికారంలోకి రాకముందే చంద్రబాబు 2200 ఎకరాల భూసేకరణ చేశారని పెమ్మసాని తెలిపారు. తెలుగుదేశం పార్టీ గతంలో అధికారం కోల్పోయిన సమయానికి భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన భూమి కేవలం 500 ఎకరాలు మాత్రం పెండింగ్‌లో ఉందని తెలిపారు.

జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో కేవలం 300 ఎకరాలు మాత్రమే సేక రించారని వెల్లడించారు. ఈ ఎయిర్‌పోర్ట్ కోసం జీఎంఆర్ వేసిన టెండర్‌ను జగన్ రీ టెండర్ చేశారని ప్రస్తావించారు. జగన్ ఐదేళ్ల పాలనలో భోగాపురం విమానాశ్రయాన్ని ముందుకు పోనివ్వలేదని ధ్వజమెత్తారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు పలుమార్లు ఈ ఎయిర్‌పోర్ట్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారని వివరించారు.

### భోగాపురం విమానాశ్రయంపై జగన్ డిబేట్‌కు రావాలి

భోగాపురం విమానాశ్రయం ఐడియా కూటమి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. ఈ విమానాశ్రయంపై జగన్ డిబేట్‌కు రావాలని జగన్‌కు సవాల్ చేశారు. అమరావతి రైతులను అడ్డుపెట్టి సీడ్ యాక్సెస్ రోడ్డు రాకుండా జగన్ కుట్ర చేశారని దుయ్యబట్టారు. విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఏడు రోడ్లు కావా ల్సి ఉండగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఐదు రోడ్లను పూర్తి చేశామని చెప్పారు. ఐదేళ్లలో ఒక్క రోడ్డు కూడా జగన్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ప్రజలు అభివృద్ధిని అర్థం చేసుకోవాలని సూచించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు తనపై చేసే వ్యాఖ్యలను తాను పట్టించుకోనని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చాలా అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు.

# కూటమి పాలనలో జోడెడ్లలా సంక్షేమం, అభివృద్ధి

- ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలాలు అందిస్తున్నాం
- దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నాం
- మచిలీపట్నంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేలా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి మచిలీపట్నంలోని 46వ డివిజన్లో ఆదివారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని మంత్రి రవీంద్ర నిర్వహించారు.

రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని విచారించారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందుకున్నా, సమస్యలున్నా తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పలు చోట్ల సంక్షేమ పథకాల గురించి, సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజా సంక్షేమం కోసం ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమ విషయంలో వెనకడుగు వేయడం లేదన్నారు. ఇతర రాష్ట్రాల మాదిరి మనకు ఆదాయం లేనప్పటికీ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తూ మంచి ప్రభుత్వంగా ప్రజల నుంచి మన్ననలు పొందుతుందన్నారు. ప్రజలు అందిస్తున్న సంపూర్ణ సహకారమే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వాదం అని పేర్కొన్నారు.

### సూపర్ సిక్స్..సూపర్ హిట్

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఏకంగా రూ.4000 చొప్పున పెన్షన్ అందిస్తున్నాం. సంవత్సరానికి రూ.35 వేల కోట్లు పెన్షన్ రూపంలో అందిస్తున్నాం. తల్లికి వందనం పథకాన్ని ప్రతి బిడ్డకూ అమలు చేసి చూపించాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులందరికీ పెట్టుబడి సాయంగా రూ.20 వేలు చొప్పున అందిస్తున్నాం. స్త్రీ శక్తి పథకాన్ని ప్రతి మహిళకూ అమలు చేసి.. ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ కనెక్షన్ అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాం. ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకారుల సేవలో వంటి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసి చూపిస్తున్నాం. నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్లు, చేనేతల మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నాం.

కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు, బార్‌లలో 10శాతం రిజర్వేషన్లు కల్పించాం. వడ్డెరలకు క్వారీల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించి అండగా నిలుస్తున్నామని మంత్రి రవీంద్ర వివరించారు.

### అభివృద్ధి పరుగులు

ఇక అభివృద్ధి విషయంలో.. గతంలో ఎన్నడూ లేనంతగా గుంతలు లేని రోడ్లు సాకారం చేసి చూపించాం. మరోవైపు అమరావతి, పోలవరం పనులు వేగవంతం చేశాం. తాజాగా భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించుకున్నాం. ఒకప్పుడు పట్టిసీమ ప్రాజెక్టుపై వైసీపీ నేతలు విమర్శలు చేశారు. కానీ నేడు అదే పట్టిసీమ ప్రాజెక్టు కృష్ణా డెల్టాను ఆదుకుంటోంది. త్వరలోనే పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేసి అటు ఉత్తరాంధ్ర, ఇటు రాయలసీమ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తాం.

మచిలీపట్నం పోర్టు కూడా త్వరలో ప్రారంభించుకోబోతున్నాం. హార్బర్ కూడా పూర్తి చేస్తాం. ఫలితంగా బందరు యువత ఉద్యోగాల కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా.. ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ఈ ప్రాంతంలో వచ్చే పెట్టుబడులతో స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పంతం గజేంద్ర, తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

## మత్తు రహిత యువతే వికసిత్ భారతానికి బలం

- అన్ని వర్గాల సమష్టికృషితోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం
- నషా ముక్త్ యువ్ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమంలో మంత్రి సవిత



గోరంట్ల (చైతన్యరథం): సమాజంలోని అందరి సమష్టి కృషితోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్లలోని వాసవీ కళ్యాణ మండపంలో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన "నషా ముక్త్ యువ్ ఫర్ వికసిత్ భారత్" మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, దేశాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ జాతీయ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ అనే సామాజిక మహమ్మారి నుంచి యువతను కాపాడటం కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం అందరి ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు, క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు నిర్వహించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన ర్యాలీలు, చర్చా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి సవిత మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండడంతో పాటు, వాటి వినియోగాన్ని అరికట్టేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నిర్వహించగా, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు,, విద్యార్థులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# థింసా నృత్యానికి గిన్నిస్ రికార్డు గర్వకారణం

- గిరిజన విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషికి దక్కిన ఫలితం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను ప్రపంచ వేదికపై నిలబెట్టారు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశంసలు

నిమ్మాడ (చైతన్యరథం): భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి శనివారం విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్వాగతం పలికేందుకు 13 వేల మంది గిరిజన విద్యార్థినులు ప్రదర్శించిన అద్భుతమైన థింసా నృత్యం ప్రపంచ దృష్టిని ఆకర్షించి, గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో చోటు సంపాదించడం ప్రతి తెలుగువారికీ, ముఖ్యంగా గిరిజన సమాజానికీ గర్వకారణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గిన్నిస్ రికార్డు సాధించిన సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు ఆదివారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడుని సన్మానించారు. ఈ సందర్భంగా వారిని మంత్రి హృదయపూర్వకంగా



అభినందిస్తూ, ఈ అరుదైన విజయాన్ని సాధించిన ప్రతి గిరిజన విద్యార్థికి, ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల గొప్ప సాంస్కృతిక వారసత్వమైన థింసా నృత్యాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టి, గిరిజన సంస్కృతీ వైభవాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటిన ఈ ఘనత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులు గిన్నిస్ రికార్డు సాధించి రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకొచ్చారని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను ప్రపంచ వేదికపై నిలబెట్టారంటూ వారందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ, ఐకమత్యం, పట్టుదలతో వేలాది మంది విద్యార్థులు ఒకే వేదికపై అద్భుత ప్రదర్శన ఇవ్వడం అసాధారణ విజయమని కొనియాడారు. ఈ గిన్నిస్ రికార్డు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. గిరిజన విద్యార్థుల ప్రతిభకు, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల అంకితభావానికి మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతం కావడంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారం, ప్రోత్సాహం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సి. జయరాం, గా. నారాయణరావు, పి. తిరుపతిరావు, ధర్మారావు, ఎ. పద్మారావు, ప్రతినిధి టి. కామేశ్వరరావు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వై. సుజాత పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యమే ప్రభుత్వ లక్ష్యం

- నెల్లూరు నగరంలో స్థానిక సమస్యల పరిశీలనకు ప్రతి నెలా అధికారుల బృందం
- మంత్రి పొంగూరు నారాయణ స్పష్టీకరణ



నెల్లూరు (చైతన్యరథం): అభివృద్ధి పనుల్లో ప్రజలను భాగస్వాములను చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు నగరం 4వ డివిజన్, శ్రీనివాస నగర్ 3వ వీధిలో శ్రీనివాస నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాసులు రెడ్డి నేతృత్వంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర కార్పొరేషన్ పరిధిలోని 42 రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల పరిధిలో ప్రతి నెలా ఒక రోజున శానిటేషన్, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ విభాగాల అధికారుల బృందం నేరుగా వచ్చి స్థానిక సమస్యలను పరిశీలిస్తుందని ప్రకటించడమే కాకుండా, శ్రీనివాస నగర్ పరిధిలోని డ్రైనేజీ పునర్నిర్మాణం, ఇతర సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ సెక్రటరీ ఎం.రాజగోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఎస్. రమణారెడ్డి, కే. కేశవరెడ్డి, మాధవరావు, తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమం స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కమిషన్ నందన్, మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నగర అధ్యక్షుడు మామిడాల మధు, 4వ డివిజన్ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, రంగనాథస్వామి ఆలయ ఛైర్మన్ లెక్కల వెంకారెడ్డిలతో పాటు, మునగాల శ్రీనివాసులు రెడ్డి, హబీబ్, వావిళ్ల బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- ప్రజావేదికలో వినతులకు సత్వర పరిష్కారం
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- 148 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీ పత్రాల పంపిణీ

అద్దంకి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని పుట్టావారిపాలెం క్యాంపు కార్యాలయంలో ఆదివారంనాడు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు, ఎల్ఓసీ పత్రాలను లబ్దిదారులకు మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. 148 మంది లబ్దిదారులకు రూ.1.48 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీ పత్రాలను ఆయన అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

అనంతరం నిర్వహించిన ప్రజావేదికలో స్థానిక ప్రజల నుంచి వినతి పత్రాలను మంత్రి గొట్టిపాటి స్వీకరించారు. భూ సమస్యలు, విద్యుత్, తాగునీరు, రహదారులు, సంక్షేమ పథకాల అమలు, తదితర అంశాలపై ప్రజలకు గరిష్ఠ స్థాయిలో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజా వినతులపై సానుకూలంగా స్పందించిన మంత్రి, సంబంధిత అధికారులతో



అక్కడికక్కడే చర్చించారు. ప్రతి వినతిని నిర్దిష్ట గడువులోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించరాదని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు.

**వేలమూరిపాడు కాలనీ వాసుల కృతజ్ఞతలు....**

అద్దంకి మండలం, వేలమూరిపాడు కాలనీకి చెందిన 33 మంది అర్హులైన లబ్దిదారులకు వారం రోజుల క్రితం మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో అధికారులు ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం క్యాంప్ మంత్రిని లబ్దిదారులు కలిశారు. తమ చిరకాల సొంతింటి కల నిజం చేసిన మంత్రి గొట్టిపాటికి కాలనీ ప్రజలు తమ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- అదే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటన
- రాజమహేంద్రవరంలో వైభవంగా 'గ్లోబల్ బిజినెస్ మీట్
- సమాఖ్య 2026' సన్నాహక సమావేశం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలో వ్యాపార అభివృద్ధికి, ఆర్థిక ప్రగతికి అత్యంత అనుకూల వాతావరణం ఉందని, నూతనంగా వ్యాపార రంగంలోకి వచ్చే యువతను, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఆదివారం రాజమహేంద్రవరంలోని మనీష్ ఫంక్షన్ హాల్ లో 'సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ బిజినెస్ మీట్ - సమాఖ్య 2026' సన్నాహక సమావేశానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో.. రాబోయే అక్టోబర్ 13 నుండి 15 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'గ్లోబల్ బిజినెస్ మీట్' కు సంబంధించిన పోస్టర్‌ను ఇతర అతిథులతో కలిసి మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ 'గ్లోబల్ బిజినెస్ మీట్ - 2026' పారిశ్రామిక చిత్రాన్ని మార్చబోతోందని, ఈ అవకాశాన్ని స్థానిక యువత, వ్యాపారవేత్తలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. యువత వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థికంగా పరిపుష్టి సాధించినప్పుడే భవిష్యత్తులో




రాజకీయ నాయకత్వం వహించే స్థాయికి ఎదుగుతారన్నారు. యువత కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా నలుగురికి ఉపాధి కల్పించే ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ వైపు దృష్టి సారించాలని సూచించారు. పదుల సంఖ్యలో యువతను ప్రోత్సహించేందుకు ముందుకొచ్చిన 'సమాఖ్య' ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రయత్నాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఇది ఒక సువర్ణ అవకాశం.. ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలన్నారు..

పర్యాటక రంగంలో కొత్తగా పెట్టుబడులు పెట్టే వారికి కూటమి ప్రభుత్వం నూతన పర్యాటక పాలసీ 2024-29 ద్వారా ఇప్పటికే పలు ఆర్థిక, వ్యాపార ప్రోత్సాహకాలను అందిస్తోందని స్పష్టం చేశారు. మంచి నెట్‌వర్క్, బ్రాండ్ కంపెనీలతో టైఅప్ అయి వచ్చే రిసార్ట్స్, హోటల్స్, అమ్యూజ్‌మెంట్ పార్క్స్, అడ్వెంచర్ టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ఇన్వెస్టర్లకు పర్యాటక శాఖ తరఫున పూర్తి అండగా ఉంటామని భరోసానిచ్చారు. పెట్టుబడిదారుల కోసం 'ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ' ద్వారా భూములు కేటాయిస్తున్నామని, ఎక్కడెక్కడ భూమి అందుబాటులో ఉందో ఆ వివరాలను పర్యాటక శాఖ వెబ్‌సైట్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉంచామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని వేగవంతంగా అభివృద్ధి చేయాలనే తలంపుతో ఉన్నారని తెలుపుతూ..ఎంఎస్ఎంఈ, స్టార్టప్‌లు, మెగా లేదా అల్ట్రా మెగా ప్రాజెక్టులు ఏదైనా సరే.. ఆలోచనను ఆచరణలో పెడితే విజయం సాధించవచ్చన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగంలో పెట్టుబడులు ఆహ్వానిస్తూ ముందుకు వచ్చేవారికి కూటమి ప్రభుత్వ పూర్తి సహకారం ఉంటుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి సాంకేతిక విప్లవాన్ని యువత వినియోగించుకోవాలని సూచించారు. టెక్నాలజీ అడ్వాన్స్‌మెంట్‌ను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందంజలో ఉందని గుర్తుచేశారు. మన గోదావరి జిల్లాల యువత పారిశ్రామిక, సాంకేతిక రంగాలలోకి అడుగుపెట్టాలి. మీ ఆలోచనలకు ఊపిరిపోసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏకాగ్రత, పట్టుదల, శ్రమించే తత్వం ఉన్న యువత, యువ పారిశ్రామికవేత్తలు నిరంతరం తమ ఆలోచనలను పంచుకోవడానికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక మంత్రిగా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మంత్రి దుర్గేష్ భరోసానిచ్చారు. వ్యవసాయ, ఆక్వా, సెరి, హార్టికల్చర్ రంగాల్లో ఇప్పటికే మంచి వృద్ధి సాధించిన తూర్పుగోదావరి జిల్లాను పారిశ్రామికంగా మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని మంత్రి కందుల దుర్గేష్ అభిప్రాయపడ్డారు.

# 'భోగాపురం' క్రెడిట్ మాదే..!

- టెంకాయ కొట్టిందీ..గుమ్మడి కాయ కొట్టిందీ మేమే
- జగన్‌వన్నీ దౌర్భాగ్యపు క్రెడిట్‌లే
- నేరస్థులకు పరామర్శలు, రప్పా రప్పా నరకడాల క్రెడిట్ వైసీపీదే
- మాది అభివృద్ధి క్రెడిట్
- బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం
- మంత్రి సవిత స్పష్టీకరణ
- పెనుకొండలో ఎంజేపీ గురుకుల పాఠశాల ప్రారంభం



పెనుకొండ (చైతన్యరథం): హంతకులను పరామర్శించడం జగన్ క్రెడిట్... రప్పా రప్పా నరకడం వైసీపీ క్రెడిట్... విధ్వంసం వాళ్ల క్రెడిట్... ఆ క్రెడిట్ మాకు అవసరం లేదు... మా క్రెడిట్ అభివృద్ధి...అదే మాకు చాలు అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. పేదోడి కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూసేసిన దౌర్భాగ్యపు క్రెడిట్ ఎవరికీ అక్కర్లేదన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి టెంకాయ కొట్టింది తామే... ప్రారంభోత్సవ గుమ్మడి కొట్టింది తామేనని స్పష్టం చేశారు. విద్యతోనే బీసీలకు అందలమని నమ్మిన ప్రభుత్వం తమదని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకులాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ గురుకులాల్లో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, రక్షణ కల్పిస్తూ బీసీలు ఉన్నత విద్య చదివేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలో ఆదివారం మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామన్నారు. విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎందరు బిడ్డలు ఉంటే, అందరికీ రూ.13 వేల చొప్పున అందజేశామన్నారు. విద్యా మిత్ర కిట్లు అందజేస్తున్నామన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొత్తగా పది మహాత్మాజ్యోతిరావు బీసీ గురుకుల పాఠశాలలను ప్రారంభించామన్నారు. ఇందులో భాగంగా పెనుకొండ పట్టణంలో బీసీ గురుకుల బాలుర పాఠశాలను ప్రారంభించామన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 5 నుంచి 8వ తరగతి వరకూ 250 సీట్లు భర్తీచేసేలా అడ్మిషన్లు చేపట్టామన్నారు. ఈ ఏడాది ఆరు బీసీ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామని మంత్రి సవిత తెలిపారు.

### త్వరలో ఎస్సీ గురుకులం ఏర్పాటు

పెనుకొండ నియోజక వర్గంలో పలు గురుకులాలు, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని మంత్రి సవిత తెలిపారు. రూ.3 కోట్లతో కేజీబీవీ పాఠశాలను, రొద్దం, గోరంట్ల, సోమందేపల్లిలో బీసీ హాస్టళ్లను ప్రారంభించామన్నారు. త్వరలో పెనుకొండలో ఎస్సీ గురుకుల పాఠశాలలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీసీ గురుకులాల్లో విద్యార్థులను విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించేలా స్పోర్ట్స్ ట్రాక్ షూట్లు, బూట్లు అందజేశామన్నారు. త్వరలో స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందజేసే సౌకర్యాలను వినియోగించుకుంటూ, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఎంజేపీ గురుకుల పాఠశాలల సీట్ల కోసం విపరీతమైన డిమాండ్ ఉందని, ఫలితాల్లో కూడా ఈ పాఠశాలలు అగ్రస్థానంలో నిలుస్తున్నాయని మంత్రి సవిత కొనియాడారు.

### క్రెడిట్ చోరీలకు కేరాఫ్ అడ్రాస్ జగన్...

అనంతరం మంత్రి సవిత విలేకరులతో మాట్లాడుతూ, ప్రాణాలు కోల్పోయిన బాధితులను కాకుండా, వారిని పొట్టనపెట్టుకున్న హంతకులను పరామర్శించే క్రెడిట్ జగన్ సొంతమని విరుచుకుపడ్డారు. పేదల కడుపునింపే అన్న క్యాంటీన్లను మూసివేసిన క్రెడిట్ కూడా ఆయన సొంతమేనన్నారు. రప్పా రప్పా నరకడం వైసీపీ క్రెడిట్ అని, అమరావతిని పక్కనపెట్టేసి, రాజధాని పేరుతో మూడు ముక్కలాట ఆడిన క్రెడిట్ కూడా వారిదేనన్నారు. అయిదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సంచితో సిమెంట్ కూడా వేయని జగన్ క్రెడిట్ మాకు అవసరమా..అని ప్రశ్నించారు. జగన్ దౌర్భాగ్యపు క్రెడిట్లు తమకు వద్దని, కూటమి ప్రభుత్వానికి అభివృద్ధే క్రెడిట్ అని మంత్రి స్పష్టంచేశారు. క్రెడిట్ చోరీలకు కేరాఫ్ అడ్రాస్ జగన్ అని మండిపడ్డారు. భోగాపురం ఎయిర్ నిర్మాణానికి టెంకాయ కొట్టింది తామేనని, ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవ సందర్భంగా గుమ్మడి కొట్టింది కూడా తామేనని తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ ముమ్మాటికీ తమదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఉత్తరాంధ్ర వాసుల ఆకాంక్షను సీఎం చంద్రబాబు నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు వెంకట రమణ, స్వప్న, ఆర్డీవో ఆనందరావు కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి హయాంలో విద్యుత్ భారం తగ్గింపు

- గతంలో 11 సార్లు కరెంటు ఛార్జీలు పెంచిన జగన్ ప్రభుత్వం
- టీడీపీ, కూటమి హయాంలోనే కొత్త సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు
- మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో 11 సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై భారం మోపిందని మంత్రి విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 'ట్రూ అప్'కు బదులుగా 'ట్రూ డౌన్' అమలు చేసి ప్రజలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించిందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి టీడీపీ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలోనే వేగంగా జరిగిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం గ్రామంలో రూ.13 లక్షలతో తాగునీటి పైపులైను పనులకు శంకుస్థాపన , రూ.7.90 లక్షలతో కాపులపాలెంలో ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫారం, రూ. 7.20 లక్షలతో మామిడిగుంటలో ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫారంలను ప్రారంభ కార్యక్రమాల్లో కూటమి నాయకులతో కలిసి ఆదివారం మంత్రి నిమ్మల పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో ఒక్క కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ కూడా ఏర్పాటు చేయలేదని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడంలోనూ పూర్తిగా విఫలమై ప్రజల విద్యుత్తు సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన అజెండాగా నిరంతరం పనిచేస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. ప్రజలు విద్యుత్ ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన మౌలిక వసతులను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇల్లపుకుర్రు, పెనుమదం, ఆగర్తిపాలెం, పాలకొల్లు పట్టణం, టిడ్కో గృహాల కాలనీ ప్రాంతాల్లో ఐదు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసి, అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే నాగరాజుపేట విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభించామని, మేడపాడులో మరో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఏనుగువానిలంక, జున్నూరు గ్రామాల్లోనూ కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరైనట్లు వెల్లడించారు.

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కలిపి సుమారు 190 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను కొత్తగా ఏర్పాటు చేయడంతో పాటు, వాటి సామర్థ్యాన్ని పెంచామన్నారు. జరిగిందన్నారు. లంకలకోడేరు-వెంకటాపురం గ్రామాల మధ్య రూ.160 కోట్ల వ్యయంతో 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఆమోదం లభించగా, ప్రస్తుతం టెండర్ల దశలో ఉందని తెలిపారు.

పనిచేసే ప్రభుత్వానికి, పనిచేయని ప్రభుత్వానికి విద్యుత్ రంగంలో జరిగిన అభివృద్ధే నిదర్శనమని పేర్కొన్న మంత్రి, ప్రజలు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఏడీఈ రామకృష్ణ, ఏఈ శ్రీనివాస్, కూటమి నాయకులు మేడిది జాన్ రాజు, ఉంగరాల నరసింహారావు, రెడ్డి బాబులు, గిడుగు కిరణ్, నున్న బోయిన సత్యనారాయణ, నున్నబోయిన ప్రసాదు, నిమ్మల సారథి, రాయి ప్రసాద్, ఎల్లపు లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# 'ఇంటింటికీ టీడీపీ'- ఏడో రోజూ విశేష ప్రజాదరణ

- రాష్ట్రవ్యాప్తంగా 17.61 లక్షల ఇళ్లను సందర్శించిన కూటమి శ్రేణులు
- ఆదివారం అయినా కార్యక్రమం దిగ్విజయంపై రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ హర్షం
- టెలీ కాన్ఫరెన్స్ ద్వారా టీడీపీ శ్రేణులను అభినందించిన పల్లా
- కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు టెక్నాలజీ ద్వారా పర్యవేక్షిస్తున్న యువనేత నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికీ టీడీపీ – 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి–సంక్షేమం" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఏడో రోజూ విజయవంతంగా కొనసాగింది. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇన్‌ఛార్జులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

ఏడో రోజు రాష్ట్రవ్యాప్తంగా 3,01,197 ఇళ్లను సందర్శించగా, కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు మొత్తం ఏడు రోజుల్లో 17,61,197 ఇళ్లను కూటమి శ్రేణులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన, వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కలిగిన ప్రయోజనాలను వివరించారు.

కార్యక్రమ నిర్వహణపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ముఖ్య నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. ప్రతి ఇంటికి చేరుకుని ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సెలవు రోజు అయినప్పటికీ పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలను ఆయన అభినందించారు.

ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు విశేష ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొనడం, అన్ని జిల్లాల్లో ప్రజల నుంచి లభిస్తున్న సానుకూల స్పందన ఈ కార్యక్రమంపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ అన్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా ప్రతి ఇంటికీ చేరుకుని ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీడీపీ నాయకులు, కార్యకర్తలకు యువనేత లోకేష్ పిలుపు ఇచ్చారు.



# భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు

## విజయనగరం డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున

విజయనగరం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మరో చారిత్రక అధ్యాయం ఆవిష్కృతమైందిని విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభించిందని విజయనగరం డీసీసీబీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని నాగార్జున అన్నారు. విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో పర్యాటకం, పారిశ్రామిక రంగం, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉందన్నారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ జిల్లాలతో పాటు మొత్తం ఉత్తరాంధ్రకు దీని ద్వారా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

### ప్రధానమంత్రికి కృతజ్ఞతలు

భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి కిమిడి నాగార్జున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు.

### సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

భోగాపురం విమానాశ్రయం నిర్మాణం, ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి నాగార్జున ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

### పవన్.. లోకేశ్ కృషికి అభినందనలు

ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులకు నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతానికి మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు తీసుకురావడానికి సమష్టి కృషి కొనసాగాలని ఆకాంక్షించారు.

### పెట్టుబడులకు.. ఉపాధికి ఊతం

భోగాపురం విమానాశ్రయం రాకతో ఉత్తరాంధ్రలో పెట్టుబడులకు కొత్త మార్గాలు ఏర్పడతాయని నాగార్జున అన్నారు. దేశ, విదేశీ పర్యాటకులు, పారిశ్రామికవేత్తలకు ఈ ప్రాంతం మరింత చేరువ కానుందని తెలిపారు. విమానాశ్రయం చుట్టూ మౌలిక వసతుల అభివృద్ధితో వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర మరింత వేగంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

### ప్రారంభోత్సవం విజయవంతం

ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా,ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా కార్యక్రమం విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, ఎస్పీ దామోదర్ , జిల్లా ఉన్నత అధికారులకు నాయకులకు,కార్యకర్తలకు, మీడియా మిత్రులుకు నాగార్జున ధన్యవాదాలు తెలియజేశారు.

# “రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి”

## విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న “రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి” కార్యక్రమంలో భాగంగా విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం పిన్నింటిపేట గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి, తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, రైతు సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తూ పారదర్శక పాలన అందిస్తోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రధాన మంనరేంద్ర మోదీ ని విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ రామ్ మర్యాద పూర్వకంగా కలిశారు



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## పాల్గొన్న ఎల్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

ఎల్ కోట (చైతన్యరథం): క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న పలువురు బాధితులకు ఈ చెక్కులు ఎంతో ఊరటను అందించాయి.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి దంపతులు నియోజకవర్గానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ప్రభుత్వం నుంచి మంజూరైన మొత్తం ?23,46,663 (ఇరవై మూడు లక్షల నలభై ఆరు వేల ఆరు వందల అరవై మూడు రూపాయలు) విలువైన సాయాన్ని అర్హులకు నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ నిధులు ఆపద్బాంధవుడిలా ఉపయోగపడుతున్నాయని, నియోజకవర్గంలో ఏ ఒక్క పేదవాడు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో సాయం త్వరితగతిన అందేలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న తమకు ఈ స్థాయిలో నిధులు మంజూరు చేయించి, అండగా నిలిచిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి దంపతులకు లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ చారిత్రాత్మక కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు,తో పాటు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు గారు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు , భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# దేశభక్తితో ఉప్పొంగిన జంగారెడ్డిగూడెం

## 2 కిలోమీటర్ల జాతీయజెండా ప్రదర్శన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్




జంగారెడ్డి గూడెం (చైతన్యరథం): జాతీయజెండా రూపకర్త తెలుగువ్యక్తి పింగళి వెంకయ్య 150వ జయంతి సందర్భంగా డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు ఆధ్వర్యంలో దాకారపు కృష్ణ, పొల్నాటి బాబ్జి, రాజన పండు, పాలపర్తి శ్రీను ఇతర సంస్థల సహకారంతో జంగారెడ్డిగూడెంలో 2 కిలోమీటర్ల జాతీయజెండా ప్రదర్శన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆయనతో పాటు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు, మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, మాజీ డీసీసీబీ చైర్మన్ కరాటం రాంబాబు, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్, జెడ్పిటిసి పొల్నాటి బాబ్జి తదితరులు ఆద్యంతం రెండుకిలోమీటర్లు నడిచి విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. ఈసందర్భంగా ఎంపీ మహేష్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య 150 వ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉంది అని ఇలాంటి కార్యక్రమంలో నేను పాల్గొన్నందుకు గర్వాంగా ఉందని దేశభక్తి పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నాం అన్నారు. కరాటం రాంబాబు మాట్లాడుతూ యువతకు దేశభక్తి, పింగళి వెంకయ్య సేవలు తెలియజేసేలా పాఠ్య పుస్తకాల్లో పొందుపరచాలని అన్నారు. శేషు మాట్లాడుతూ మన దేశానికి ఒక జెండా ఉండాలి అని 19 ఏళ్లకే ఆలోచన చేసి అనేక ప్రయత్నాలు చేసి విజయవాడలో నిర్వహించిన అఖిలభారత కాంగ్రెస్ కమిటీలో గాంధీజీ ఆదేశాలతో మూడు రంగుల జెండా రూపొందించారని అలాంటి మహనీయుని నివాళి అర్పిస్తూ ఆయనకు భారతరత్న ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మురళి, దాకారపు కృష్ణ, రాజన సత్యనారాయణ, పాలపర్తి శ్రీను, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మల, జెండా దాత ఉద్దండం వెంకట రామ్, కరాటం సాయి, ముత్తారెడ్డి, రావూరి కృష్ణ, కరాటం ఉమా, గురుజు ఉమా, మారిశెట్టి సత్యనారాయణ, పరిమి సత్యనారాయణ, గడ్డమనుగు రవి, కొండ్రెడ్డి కిషోర్, కుక్కల మాధవరావు, సుధాకర్, కొప్పాక శ్రీను, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో జోజి, కమీషనర్ వెంకటరమణ, రామలింగేశ్వరరావు, శీలం వెంకటేశ్వరరావు, పారేపల్లి రామారావు, పెండ్యాల రమాదేవి, శ్రీదేవి, మానవతా, లయన్స్, రోటరీ, క్షత్రియ సేవ సమితి, వాకర్స్ అసోసియేషన్, కె9, వాసవి, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇతర సంస్థలు, పెద్ద ఎత్తున అన్ని ప్రభుత్వ ప్రయివేట్ విద్యాసంస్థలు, విద్యార్థులు, ప్రయివేట్ ఆసుపత్రులు ప్రతినిధులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. అనంతరం హైస్కూలు లో ఏర్పాటు చేసినా సభా కార్యక్రమంలో జాతీయ భావం సూచించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాఖ్యాతగా శశి వ్యవహరించారు.



# దివ్యాంగులకు అండగా కూటమి

## మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా 48 మందికి త్రిచక్ర సైకిళ్ల అందజేత

మచిలీపట్నం (చైతన్యరథం): నడవలేని స్థితిలో ఉన్నవారికి అండగా నిలిచే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1800 మందికి ట్రైసైకిల్స్ పంపిణీ చేయడం ఆనందంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు కృష్ణా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ట్రై సైకిల్లను లబ్దిదారులకు అందించారు. దివ్యాంగులు కూడా తమ విధులకు హాజరయ్యేందుకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడడం లక్ష్యంగా ట్రైసైకిల్స్ పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. 70 శాతానికి పైగా అంగవైకల్యం కలిగి, పదోతరగతి చదువుకున్న వారికి సుమారు రూ. 1.15 లక్షల విలువైన ట్రై సైకిల్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. దివ్యాంగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ చిత్తశుద్ధితో పని చేస్తోందని పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి రాగానే పెన్షన్ రూ. 6 వేలకు పెంచాం. పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి ఏకంగా రూ. 15 వేల చొప్పున అందిస్తున్నాం. దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా వారి స్వయం ఉపాధికి తోడుగా నిలుస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ గడిపూడి నారాయణస్వామి తదితర కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# నేడు వినుకొండలో ప్రజా వేదిక

## చీఫ్ విప్ జీవీ, కలెక్టర్ కృత్తిక శుక్లా

వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణంలోని వై కన్వెన్షన్ హాల్లో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు పల్నాడు కలెక్టర్ కృత్తిక శుక్లా, ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పాల్గొంటారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి సమస్యలకు పరిష్కార మార్గం చూపనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని వినుకొండ నియోజకవర్గ స్థాయి లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి 01గంట వరకు నిర్వహిస్తారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ విప్ కార్యాలయ నిర్వహణ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ పార్థివదేహానికి నివాళి

వినుకొండ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, వినుకొండ



వార్త ఎడిటర్ యేండ్లూరి శ్రీనివాసరావు ఆకస్మిక మరణం పట్ల ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎడిటర్ శ్రీనివాస్ ఆకస్మిక మృతి పట్ల పాత్రికేయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకునే వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలి

## ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ

విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించి రాష్ట్ర పురోగతిని అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, వారి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన 40 రోజుల ఇంటింటి ప్రచార కార్యక్రమం 43వ డివిజన్ ఊర్మిళ నగరలో డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మోరబోయిన రాంబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి బుద్ధా వెంకన్న, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి బుద్ధా వెంకన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని 22 డివిజన్లలో 40 రోజుల పాటు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజల సమస్యలను సేకరించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి, ప్రజల భద్రతకు చంద్రబాబు నాయుడు నాయకత్వమే భరోసా అని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తోందన్నారు. పురాణాల్లో రుషులు యాగాలు చేసేటప్పుడు రాక్షసులు దాన్ని పాడు చేసినట్టు ఏదో ఒక రకంగా ఈ రాష్ట్రాన్ని పాడు చేద్దామనే ఒక తలంపుతో వైసిపి పార్టీ, జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పూజలు శ్రీనివాసు, మాదాల తిరుపతిరావు, తాటి శ్రీకాంత్, కాకర్ల కోటి, కూరాకుల రామచంద్రరెడ్డి, అలుగండ్ల సుబ్బారెడ్డి, పొదిలి ప్రసాద్, అచ్చిరెడ్డి, షాబుద్దీన్, ముర్రి అప్పన్న, కోటేశ్వరావు, మల్లిబోయిన కొండ, డబ్బుకొట్టు ఏడుకొండలు, గుమ్మ బాలు, మారబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# క్రమం తప్పకుండా ప్రజాదర్బార్ నిర్వహణ : ఎమ్మెల్యే కోటంరెడ్డి



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామనని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నామన్నారు. వివిధ సమస్యలతో వస్తున్న ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రజల సూచనలు, సలహాల మేరకే నెల్లూరు రూరల్ లో అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీలు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ గ్రీవెన్స్ సెల్ ఇంచార్జ్ మంగళపూడి భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు ఓబుల్ రాజు, పావళ్ళ ప్రసాద్, చిట్టేటి సురేంద్ర పాల్గొన్నారు.

# మచిలీపట్నం మెడికల్ కాలేజీకి పింగళి వెంకయ్య పేరు

## పింగళి వెంకయ్య 15వ జయంతి వేడుకలో పాల్గొని నివాళి అర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): జాతీయ జెండా రూపొందించి దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించిన స్వాంతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్యకు తగిన గుర్తింపు, సముచిత స్థానం కల్పించే లక్ష్యంతో మచిలీపట్నం మెడికల్ కాలేజీకి ఆయన పేరు పెడుతున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పింగళి వెంకయ్య 150వ జయంతి సందర్భంగా చిలకలపూడి పోలీస్ స్టేషన్ సమీపంలోని పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. దేశం మొత్తం గర్వపడేలా జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య కృష్ణా జిల్లా వాసి అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నాం. అలాంటి మహనీయుని సేవలను నిరంతరం స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పని చేయాలి. పింగళి వెంకయ్య ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేయాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, గౌడ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, వెలుగు ఫౌండేషన్ ప్రతినిధులు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తక్కువ ధరలకు సన్న బియ్యం

## గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో పేదల కోసం ఎన్డీయే ప్రభుత్వ తక్కువ ధరలకు సన్న బియ్యం అందిస్తూ, వారికి సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆదివారం 25వ డివిజన్ చుట్టుగుంట రైతు బజార్‌లో రైతు బజార్లు, రైస్ మిల్లుల అవుట్‌లెట్ స్టోర్ల ద్వారా తక్కువ ధరలకు బియ్యం విక్రయాల కేంద్రాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యం, స్టీమ్ బియ్యం అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని, రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు మార్కెట్లో అధిక ధరలకు లభిస్తున్న బియ్యాన్ని తక్కువ ధరలకు కొనుగోలు చేసే అవకాశం కల్పించడం ఎన్డీయే ప్రభుత్వ ప్రజాహిత సంకల్పానికి నిదర్శనమన్నారు. మార్కెట్లో రూ. 52 నుంచి రూ. 58 వరకు విక్రయమవుతున్న సన్న బియ్యాన్ని రూ. 50కే, రూ. 62 వరకు ఉన్న స్టీమ్ బియ్యాన్ని రూ. 52కే అందిస్తున్నామని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఇది ఎంతో ఊరటనిస్తుందన్నారు. గతంలో కందిపప్పు ధరలు పెరిగిన సమయంలో కూడా రైతు బజార్ల ద్వారా రాయితీ ధరలకు కందిపప్పు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ప్రజల అవసరాలను గుర్తించి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ బియ్యం విక్రయ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

చుట్టుగుంట రైతు బజార్‌లో పార్కింగ్ సమస్యలు, స్పీడ్ బ్రేకర్ అవసరం వంటి స్థానిక సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణా, మాల్ ప్రాక్టీసుల పై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారని, అక్రమాలకు పాల్పడిన వారిపై లైసెన్సులు రద్దు చేయడం, దుకాణాలను మూసివేయడం వంటి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# తెలుగు నేల గర్వించదగ్గ మహనీయుడు పింగళి వెంకయ్య

## మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): భారత జాతీయ జెండా రూపకల్పన ద్వారా కోట్లాది మంది భారతీయులను ఐక్యం చేసి దేశభక్తి భావనను ప్రపంచానికి చాటిన మహనీయుడు పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. పింగళి వెంకయ్య 150వ జయంతి సందర్భంగా గొల్లపూడిలోని తన కార్యాలయంలో స్థానిక పార్టీ నాయకులతో కలిసి పింగళి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ, భారతజాతి కలలకు రూపమిస్తూ త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన మహనీయుడు పింగళి వెంకయ్య దేశభక్తికి చిరస్మరణీయ ప్రతీకగా నిలిచారని అన్నారు. మహాత్మా గాంధీ గారి అభిమానాన్ని చూరగొని, తన జీవితాన్ని దేశసేవకు అంకితం చేసిన ఆయన మన తెలుగు నేలలో జన్మించడం ప్రతి తెలుగువారికీ గర్వకారణమని పేర్కొన్నారు. అధ్యాపకునిగా, రచయితగా, స్వాతంత్ర్య సమరయోధునిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా విశిష్ట సేవలందించిన పింగళి వెంకయ్య భారత జాతీయ పతాకాన్ని దేశానికి అందించి చరిత్రలో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. మన దేశ సార్వభౌమత్వానికి, సమైక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన జాతీయ జెండాను చూసిన ప్రతిసారి పింగళి వెంకయ్య గారి త్యాగం, సేవలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తాయని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధి, దేశసేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా దేవినేని ఉమా పిలుపునిచ్చారు.



# పచ్చదనం కోసం పరితపించండి

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు (చైతన్యరథం): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు రావాలని,ప్రతి ఇంటి నుంచి ఒక మొక్క నాటే ఉద్యమం ప్రారంభమైతేనే భావితరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించగలమని పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు టీచర్స్ కాలనీలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పాల్గొని మొక్కలు నాటారు, అనంతరం కాలనీ వాసులతో కలిసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "చెట్లను నరికితే ప్రకృతి ప్రతీకారం తీర్చుకుంటుంది... చెట్లను పెంచితే ప్రకృతి మనకు జీవాన్ని ఇస్తుంది" అని పేర్కొన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అనిశ్చిత వర్షాలు, నీటి కొరత, కాలుష్యం వంటి సమస్యలకు ప్రధాన కారణం పచ్చదనం తగ్గిపోవడమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, శుభకార్యాలు వంటి ప్రతి ప్రత్యేక సందర్భాన్ని ఒక మొక్క నాటడం ద్వారా జరుపుకోవాలని సూచించారు, మొక్కను నాటడం మాత్రమే కాదు,అది మహావృక్షంగా ఎదిగే వరకు సంరక్షించడం కూడా మన బాధ్యతేనని స్పష్టం చేశారు. పచ్చదనం పెరిగితేనే స్వచ్ఛమైన గాలి,భూగర్భ జలాల సంరక్షణ,సమృద్ధిగా వర్షాలు, ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతాయని తెలిపారు,ప్రతి కాలనీ, పతి గ్రామం,ప్రతి విద్యాసంస్థ హరితవనంగా మారాలని ఆకాంక్షించారు...ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కానూరు టీచర్స్ కాలనీ వాసులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు, సమాజం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టే ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రాణాలు కాపాడే కూటమి

## వైసీపీలా కష్టాల్లో వదిలేయదు : ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు (చైతన్యరథం): అధికారంలో ఉన్నప్పుడు పేదల ఆరోగ్యాన్ని పట్టించుకోని వైసీపీ పాలనకు పూర్తి భిన్నంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తోందని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 2.50 లక్షల విలువైన ఎల్వోసీ పత్రాలను ముగ్గురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం వచ్చినప్పుడు డబ్బు లేక చికిత్స ఆగిపోకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది,పేద కుటుంబాల కష్టాన్ని అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్‌ను అత్యంత వేగంగా అందిస్తూ వేలాది కుటుంబాలకు ప్రాణభరోసా కల్పిస్తున్నారు, గత ప్రభుత్వంలో సహాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగిన ప్రజలు,నేడు పారదర్శకంగా సహాయం అందుకుంటున్నారు, ప్రజల ప్రాణాలు కాపాడటమే ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారు. పేదల కన్నీరు తుడిచే ప్రభుత్వం, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు భరోసా ఇచ్చే నాయకత్వం, సంక్షేమాన్ని చేతల్లో చూపిస్తున్న కూటమి ప్రభుత్వం,ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మరోసారి ప్రజలకు అండగా నిలిచారు.



# ఎన్ని కుతంత్రాలు చేసినా నెల్లూరు అభివృద్ధి ఆగదు

## వైసీపీ నేతలకు మంత్రి డాక్టర్ నారాయణ మాస్ కౌంటర్



నెల్లూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో పార్కుల జాతర కొనసాగుతోంది. ఇందులో భాగంగా 39 లక్షలతో ఆధునీకరించిన బంగ్లాతోట పార్క్, ఏసీ కమ్యూనిటీ హాల్‌ను రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రారంభించారు. ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా కేక్ కట్ చేసి, పిల్లలతో ఆడుకుంటూ సరదాగా గడిపిన మంత్రికి స్థానికులు, టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలకగా, ఆయన పర్యటనలో ప్రోటోకాల్ పక్కనపెట్టి ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడమే కాకుండా, సామాన్యుడిలా తోపుడు బండి వద్ద ఆగి టిఫిన్ చేసి, టీ తాగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకులు పార్కులను నిర్వీర్యం చేస్తే, తమ ప్రభుత్వంలో సిటీలో 47 పార్కుల అభివృద్ధికి శ్రీకారం చుట్టి ఇప్పటికే 40 పార్కులను ప్రారంభించామని, తక్కువ ఖర్చుతో పిల్లల పుట్టినరోజు వేడుకలు చేసుకునేందుకు ఏసీ కమ్యూనిటీ హాల్స్ ఉపయోగపడతాయని, తెలిపారు. వేగవంతం చేసిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులపై స్పందిస్తూ 1,000 లోపు ఆస్తిపన్ను కట్టేవారికి ఉచితంగా, 1,000 నుండి 2,000 లోపు ఉన్నవారికి 50% రాయితీతో డ్రైనేజీ కనెక్షన్లు ఇస్తామని, 2,000 మించితే పూర్తి నగదు చెల్లించాలని, ప్రతి ఒక్కరూ కనెక్షన్ తీసుకొని దోమలు లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ముంపు ముప్పు తప్పించేందుకు చేపట్టిన కాలువల ఆధునీకరణకు సహకరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి, నగరాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నేతలు ఈర్ష్యతో అసత్య ఆరోపణలు చేస్తూ బురద చల్లుతున్నారని, వాళ్ళు ఎన్ని కుతంత్రాలు చేసినా అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి,డివిజన్ నాయకులు కువ్వారపు బాలాజీ, పోకాల పెంచలయ్య, గోవర్ధన్, శ్రీధర్ రావు,బాబూరావు, సురేష్, నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, చంద్రమౌళి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# రూ.10.24 కోట్లతో ఆరు ప్రధాన రోడ్లకు ఆమోదం

## చెల్లాయపాళెం బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శంకుస్థాపన

కోవూరు (చైతన్యరథం): ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారుల మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్తున్నామని తెలిపారు. శనివారం ఉదయం చెల్లాయపాళెంలో ఎన్‌హెచ్-67 నుంచి చెల్లాయపాళెం, పల్లిపాళెం వయా హరిజనవాడ, చింతోపు వరకు 2.33 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.1.42 కోట్ల అంచనా వ్యయంతో ఈ రహదారిని నిర్మించనున్నారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న 'రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూనే, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. 'ఇప్పటి వరకు కోవూరు నియోజకవర్గంలో సుమారు రూ.770 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టాం. ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మా లక్ష్యం' అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలో ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు రూ.10 కోట్ల 24 లక్షల వ్యయంతో ఆరు ప్రధాన పంచాయతీరాజ్ రోడ్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే వెల్లడించారు. కోవూరు మండలంలో ముదివర్తి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి జమ్మిపాళెం వరకు 3.48 కి.మీ

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిసహకారంతో నార్తురాజుపాళెం ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.45 కోట్లతో త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. అలాగే నార్తురాజుపాళెం తాటాకులదిన్నె రోడ్డుకు రూ.2.80 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని, టపాతోపు కోవూరు రోడ్డు ప్యాచ్ వర్క్‌కి రూ.25 లక్షలు ఇప్పటికే మంజూరయ్యాయని చెప్పారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేలా ఏఎంసీ ఆధ్వర్యంలో రైతు బజార్ ఏర్పాటుకు అనుమతులు లభించాయని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా స్థానికులు రోడ్లు, కాలువల నిర్మాణం సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, ఇప్పటికే ఒక రోడ్డు మంజూరైందని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కాలువల నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేతలు అనవసర విమర్శలు చేస్తున్నారని, ప్రజలే తమ ప్రభుత్వ పనితీరుకు సాక్ష్యమని ఎమ్మెల్యే గారు అన్నారు. గత ఐదేళ్లలో భయాందోళనల మధ్య జీవించిన ప్రజలకు ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనపై నమ్మకం, విశ్వాసం ఏర్పడిందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత విభేదాలు ఉన్నా అంతిమంగా అందరూ తెలుగుదేశం పార్టీ కోసం కలిసి పనిచేయాలనే భావనతో ముందుకు సాగాలని సూచించారు.

# వింజమూరులో ఘనంగా “ఇంటింటికీ తెలుగుదేశం

## టీడీపీ పరివారంతో పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



వింజమూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం “ఇంటింటికీ తెలుగుదేశం” కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, వివిధ రంగాల్లో సాధించిన ప్రగతి, గ్రామాల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు సవివరంగా వివరించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను తెలియజేస్తూ, ప్రజల సమస్యలను ఓర్పుగా విని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

దర్శి (చైతన్యరథం): మండల కేంద్రమైన ముండ్లమూరులో నిర్వహించిన “మీకోసం” గ్రీవెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబుతో కలిసి దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వచ్చిన అర్జీలను కలెక్టర్ ద్వారా సంబంధిత శాఖల అధికారులకు అందజేసి సత్వరం సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ముఖ్యంగా రెవిన్యూ పరమైన సమస్యలు అధికంగా వినతులు వచ్చాయని వాటిని వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని కోరారు. సాగులో ఉన్న రైతులకు ఆన్లైన్లో లేకపోవడం పొలం పాసు పుస్తకాలు ఆలస్యం అవ్వడం భూముల సర్వేలు తదితర రెవెన్యూ అంశాలపై ఎక్కువగా ప్రజల నుండి వినతులు వచ్చాయి అని అన్నారు. భీమవరం, ఎల్లంపల్లి, పసుపుగల్లు తదితర గ్రామాలలో ఎన్నో ఏళ్లుగా ఉన్న రెవెన్యూ సమస్యలను జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారికి ప్రత్యేకంగా డాక్టర్ లక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. పనిచేసే ప్రభుత్వంలో పనిచేసే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ సారథ్యంలో కలెక్టర్ కూడా నిరంతరం ప్రజల కోసం ప్రజల సమస్యల కోసం పరిష్కారం కోసం చేస్తున్న కృషిని ఆమె ప్రత్యేకంగా కొనియాడారు. రోడ్లు, డ్రైన్లు, మౌలిక సదుపాయాలు తాగు, సాగునీటి సమస్యలు విద్యుత్, పంచాయతీరాజ్ తదితర సమస్యలపై కూడా వినతుల అందాయన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యలను ప్రజల వద్దకే వచ్చి పరిష్కరించడమే లక్ష్యంగా ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుని స్ఫూర్తిగా తీసుకొని మీ ముందుకు వచ్చామని మీ సమస్యలు తెలుసుకుంటున్నామని మీ సమస్యలను పరిష్కరించే దిశగా జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగం సహకారంతో ముందుకు వెళుతున్నామని ఈ కార్యక్రమానికి విచ్చేసిన అధికార యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు, ప్రజానీకానికి డాక్టర్ లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అధికారుల కృషి కలెక్టర్ రాజాబాబు మీకోసం మీ గ్రీవెన్స్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించడం జరుగుతుందని మండల కేంద్రమైన ముండ్లమూరులో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు తెలిపారు. గ్రీవెన్స్ లో వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని ప్రతి నియోజకవర్గంలో నెలకు నాలుగు సార్లు గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని రోజు మార్చి రోజు ఈ గ్రీవెన్స్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. రెవెన్యూ సమస్యలపై సత్వరమే పరిష్కరించేందుకు కృషి జరుగుతుందన్నారు. ఆర్థికపరమైన అంశాలు కాకుండా రెవిన్యూ అంశాలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులతో కోఆర్డినేట్ చేస్తున్నామన్నారు. ఆర్థికపరమైన నిధుల విడుదల అభివృద్ధి కార్యక్రమాలు ప్రాధాన్యత క్రమంలో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. సామూహికమైన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాన్ని కూడా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 61 సామూహిక సమస్యలను గుర్తించామని నేడు జరిగిన గ్రీవెన్స్ లో కూడా కొన్ని సామూహిక సమస్యలను మీ దృష్టికి తెచ్చామని వీటన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గారు హామీ ఇచ్చారు. ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు.

జోన్-5 (నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# సంక్షేమంతో పాటు అభివృద్ధే లక్ష్యం



గోరంట్ల (చైతన్యరథం): ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, రాష్ట్రంలోని ప్రతి మారుమూల గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ నియోజకవర్గంలో గోరంట్లలోని కదిరి మెయిన్ రోడ్ నుండి కొలిమిపల్లి గ్రామం వరకు 9 గ్రామాల మీదుగా సుమారు 11 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ. 4.47 కోట్ల వ్యయంతో భూమిపూజ నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ సాస్కీ నిధులతో రూ. 20 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. అలాగే గోరంట్ల మండలంలో సుమారు రూ. 13 కోట్ల వ్యయంతో పలు రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ ట్యాంకుల నిర్మాణం కూడా చేపడుతున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం మాత్రం సంక్షేమంతో పాటు సమగ్ర అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సవిత అన్నారు. త్వరలో కొత్త పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు అర్హులందరికీ గృహాల కల్పన దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు బస్సు ఛార్జీలు పెంచారని, అయితే కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. తాగునీటి సమస్యల పరిష్కారంతో పాటు సాగునీటి సౌకర్యాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని, కాలువల మరమ్మతులు, ఇరిగేషన్ పనులను వేగవంతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. కూటమి నాయకులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వివరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. అదే సమయంలో గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన పనులు, ప్రస్తుత ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి ప్రజలు మరోసారి మద్దతు ఇవ్వాలని మంత్రి సవిత కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు తెచ్చిన ఎత్తిపోతలే రైతాంగానికి జీవనాధారం

## మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు



కంచికచర్ల (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన ఎత్తిపోతల పథకాలే నేడు రైతాంగాన్ని ఆదుకుంటూ వ్యవసాయానికి జీవనాధారంగా నిలిచాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం మూలన పడేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక నిధులు మంజూరు చేసి ఉపయోగం లోకి తీసుకురావడానికి పనులు జరుగుతున్నాయని ముక్త్యాల, చింతలపూడి ఎత్తిపోతల పథకాల పనులు త్వరితగతిన పూర్తి అవుతున్నాయని తెలిపారు. కంచికచర్ల మండలం మున్నలూరు గ్రామంలో నిర్వహించిన "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్న ఆయన, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవినేని ఉమ మాట్లాడుతూ, రూ. 4,000 వృద్ధాప్య పెన్షన్ ద్వారా పెద్దల ఆత్మగౌరవాన్ని కూటమి ప్రభుత్వం మరింత పెంచిందన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా ప్రతి తల్లికి "తల్లికి వందనం" పథకాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, 20 లక్షల ఉద్యోగాల కల్పన వంటి సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. రెండేళ్లలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజల ముందుకు తీసుకెళ్లి ప్రతి ఇంటికీ చేరవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు

# చిత్రకళలను ప్రతి ఒక్కరూ ఆదరించాలి

గుంటూరు (చైతన్యరథం): చిత్రకళలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. ఈ నెల 8,9 తేదీల్లో స్థానిక విద్యానగర్లో నిర్వహించనున్న అమరావతి చిత్రకళా వీధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక తూర్పు కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ను రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి చైర్మన్ పొడపాటి తేజస్వి కలిసి కోరారు. చిత్ర కళని గేలరీలకే పరిమితం చేయకుండా సామాన్య ప్రజలకి చేరువ చేయాలనే లక్ష్యంతో వీధినే గేలరీగా మార్చి చిత్రకళని ఒక ఉత్సవంగా చేస్తున్నామన్నారు. ప్రతిష్టాత్మక ఉత్సవం దేశవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత, ఔత్సాహిక కళాకారులను ఒకచోట చేర్చి, వారి కళాత్మక వ్యక్తీకరణని, అసాంస్కృతిక వారసత్వాన్ని ఒక పండగలా నిర్వహించనున్నారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ఈ ఉత్సవంలో ప్రత్యక్ష (లైవ్) కళా ప్రదర్శనలు, వర్క్‌షాప్‌లు, ఇంటరాక్టివ్ సెషన్లు, ప్రదర్శనలు ఉంటాయన్నారు. కళా ఔత్సాహికులు, విద్యార్థులు, నిపుణులు ప్రముఖ చిత్ర కళాకారులతో చర్చించేందుకు, వివిధ సృజనాత్మక కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. విశిష్ట కళాకారులకు సత్కరిస్తారని, ఇది చిత్రకళా సమాజానికి ఒక ఉత్సాహభరితమైన వేదిక కానుందని చెప్పారు. ఈ ప్రాంత సాంస్కృతిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి మద్దతివ్వాలనే దృష్టితో రిజిస్ట్రేషన్ ఫీజు ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పెయింటింగ్ కిట్లు ఇవ్వడానికి ఉపయోగిస్తారని తెలిపారు.






# అత్యాధునిక సౌకర్యాలతో టీడీపీ భవన నిర్మాణం

## పనులను పర్యవేక్షించిన టీడీపీ ఒంగోలు అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలులో నూతనంగా నిర్మిస్తున్న ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యాలయ భవన నిర్మాణ పనులను కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పురోగతిని పరిశీలించి, పనులు నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత నిర్వాహకులకు సూచనలు చేశారు. పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాన్ని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు ఈ కార్యాలయం ఒక ముఖ్యమైన కేంద్రంగా నిలవాలని పేర్కొన్నారు.

# బనగానపల్లెలో ఘనంగా "ఇంటింటికి తెలుగుదేశం పార్టీ"

## కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె (చైతన్యరథం): రెండేళ్ల నమ్మకం ఒ అభివృద్ధి – సంక్షేమంపై టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక తెలుగు పేట ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధనరెడ్డి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాలను ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రజలకు స్వయంగా వివరించారు.



# తిరుపతి అభివృద్ధికి భూమన మోకాలడ్డు

## గొల్ల నరసింహ యాదవ్ ఆరోపణ



తిరుపతి (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధిని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అడ్డుకుంటుంటే, తిరుపతి అభివృద్ధిని భూమన కరుణాకర్ రెడ్డి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ విమర్శించారు. తాజాగా విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాలో తిరుపతిలో 90,882 నకిలీ ఓట్లు గుర్తించబడటం వైసీపీ హయాంలో జరిగిన ఎన్నికల అక్రమాలకు నిదర్శనమని ఆరోపించారు. దొంగ ఓట్లు చేర్చినా ప్రజా తీర్పును మార్చలేకపోయారని, తిరుపతి పార్లమెంట్ ఎన్నికల్లో జనసేన అభ్యర్థి ఆర్.కే. శ్రీనివాస్ భారీ మెజారిటీతో గెలవడం దీనికి నిదర్శనమన్నారు. తాము చేసిన ఫిర్యాదుల ఆధారంగానే ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. దామినేడు స్టార్ హోటల్ ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారాలతో తిరుపతి అభివృద్ధిని అడ్డుకోవడం మానుకోవాలని భూమన కరుణాకర్ రెడ్డికి సూచించారు. టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే తిరుపతికి భారీ అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేస్తూ, కూటమి ప్రభుత్వం కూడా తిరుపతిని అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందన్నారు. "అబద్ధాలతో ప్రజలను మోసం చేయలేరు… అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే తగిన సమాధానం చెబుతారు" అని గొల్ల నరసింహ యాదవ్ హెచ్చరించారు.

## సిలికానాంధ్ర రజతోత్సవాల్లో గిన్నిస్ రికార్డులు సాధించిన

# శతక శంఖారావం, సంగీతామృతవర్షిణి

◆1712 మంది 18 సుమతి, వేమన పద్యాల పఠనం
◆ 996 మంది గాయకులతో సంగీతామృత వర్షిణి




ఓక్లాండ్ ఎరీనా: సిలికానాంధ్ర అంటే తెలుగు భాష, సంస్కృతి, సాంప్రదాయాల వేదిక అని గత 25 ఏళ్లుగా వారు చేసిన కార్యక్రమాలు చెబుతూ ఉన్నాయి. అలాంటి సిలికానాంధ్ర అమెరికాలో ఉన్న అన్ని తెలుగు సంఘాల కంటే భిన్నంగా తన 25 సంవత్సరాల వేడుకలు ఏ విధంగా చేస్తుంది అనేది చాలామంది ఎదురుచూశారు. సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆనంద కూచిభోట్ల కూడా సిలికానాంధ్ర విభిన్న తను చాటేలా రజతోత్సవాలను నిర్వహించడంతో పాటు గిన్నిస్ రికార్డుల్లో కూడా ఈ రజతోత్సవాలు ఎక్కేలా చేశారు. మూడు గిన్నిస్ రికార్డులను ఈ రజతోత్సవ వేడుకల్లో సాధించడం విశేషం. సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆనంద కూచిభోట్ల, ప్రస్తుత అధ్యక్షురాలు సత్యప్రియ తనుగులతో పాటు సిలికానాంధ్ర టీమ్, వలంటీర్లు ఎంతో శ్రమించి ఈ వేడుకను అద్భుతంగా దిగ్విజయం చేశారు. సిలికానాంధ్ర రజతోత్సవ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన శతక శంఖారావం, సంగీతామృత వర్షిణి గిన్నిస్ రికార్డులు సాధించాయి.

**తెలుగు పిల్లలతో శతక శంఖారావం**

మనందరికీ చిన్నప్పుడు తెలుగులో నేర్చుకున్న సుమతి శతకం, వేమన శతకంలోని పద్యాలు గుర్తు ఉండే ఉంటాయి. అమెరికాలో తెలుగు పిల్లలకి తెలుగు నేర్పించాలన్న ఉద్దేశంతో 2007 లో ప్రారంభమైన సిలికానాంధ్ర మనబడి 2026కి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇక్కడ పిల్లలకి వారి తల్లితండ్రులు కూడా పాల్గొనేలా చేసిన కార్యక్రమమే శతక శంఖారావం. ఈ సందర్భంగా సుమతి, వేమన శతకాల లోని పద్యాలను చెప్పడమే ఈ కార్యక్రమం ఈ కార్యక్రమ ఉద్దేశం. రజతోత్సవ వేడుకలు నిర్వహించిన ఓక్లాండ్ ఏరీనాలో 1712 మంది కూర్చుని 18 పద్యాలను లయబద్ధంగా చూడకుండా చెప్పటమే శతక శంఖారావం. గిన్నిస్ అధికారి మైఖేల్ స్టేజ్ మీదకు వచ్చి 1712 మంది 18 పద్యాలను చెప్పడంతో ఇది ఒక రికార్డు అని ప్రకటించారు. సిలికాన్ ఆంధ్ర కార్యవర్గ సభ్యులు, శ్రేయోభిలాషులు, మనబడి పిల్లలు, వారి తల్లిదండ్రులు ఇందులో పెద్దఎత్తున పాల్గొనడం విశేషం. మొత్తంగా సిలికానాంధ్ర రజతోత్సవ వేడుకలు మరిన్ని గిన్నిస్ రికార్డులను సాధించి అమెరికాలో తెలుగువారి సత్తాను, మన సంస్కృతీ సంప్రదాయాలను మరోమారు చాటి చెప్పింది.

**996 మందితో సంగీతామృత వర్షిణి**

ఇక సంగీతామృత వర్షిణి కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించింది. 14వ శతాబ్దం నాటి తెలుగు వాగ్గేయ కారులు అన్నమయ్య, రామదాసు, త్యాగయ్య, ముత్తుస్వామి దీక్షితులతో పాటు బాల మురళీకృష్ణలు రచించిన లేదా రచించి పాడిన, లేదా పాడిన స్వరాలను అమెరికా లోని శాస్త్రీయ సంగీతం నేర్చు కుంటున్న పిల్లలు, పెద్దలతో కలిపి ఒకచోట చేర్చి వారి చేత ఈ పాటలను పాడించాలన్న ఆలోచన నుంచి పుట్టిందే సంగీతామృత వర్షిణి. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి వచ్చిన అధికారి మిస్టర్ మైకేల్, ఆయన బృందం ఓక్లాండ్ ఎరీనాలో లైన్ లైన్ తిరుగుతూ మనిషి మనిషిని కౌంట్ చేసుకుంటూ ఉండటం ప్రత్యక్షంగా కనిపించింది. ఫైనల్‌గా 996 మంది శాస్త్రీయ సంగీత గాయకులు కలిసి సంగీతా మృతాన్ని కురిపించారు. ఆ తర్వాత గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారి మైఖేల్ స్టేజ్ మీదకు వచ్చి కాలిఫోర్నియా రాష్ట్రంలో ఓక్లాండ్ స్టేడియంలో 996 మంది కలిసి ఈ విధంగా ఒకేసారి పాడటం రికార్డుగా డిక్లేర్ చేశారు. ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆనంద్ కూచిభోట్లకు, ప్రస్తుత అధ్యక్షురాలు సత్యప్రియ తనుగులకు అందజేశారు.





## 14 నుంచి గ్రేటర్ ఫిలడెల్ఫియా ఎక్స్‌పో సెంటర్‌లో

# 'ఇండియా మేళా' వేడుకలు

### మూడురోజుల పాటు ప్రదర్శనలు, ఆకట్టుకోనున్న సంగీత కార్యక్రమాలు

ఫిలడెల్ఫియా: గ్రేటర్ ఫిలడెల్ఫియా ఎక్స్‌పో సెంటర్‌లో ఈ నెల 14, 15, 16 తేదీల్లో యుక్త ఈవెంట్స్ ఆధ్వర్యంలో సలేహ సమర్పణలో 'ఇండియా మేళా'ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మూడురోజుల పాటు వివిధ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. ఆగస్టు 14న శుక్రవారం సాయంత్రం 5:00 నుంచి రాత్రి 9:00 వరకు, ఆగస్టు 15న శనివారం మధ్యాహ్నం 12:00 నుంచి రాత్రి 9:00 వరకు, ఆగస్టు 16న ఆదివా రం మధ్యాహ్నం 12:00 నుంచి సాయంత్రం 6:00 వరకు జరిగే మేళాకు అందరూ రావాల్సిం దిగా నిర్వాహకులు కోరారు. ఈ వేడుకలో షాపింగ్, సంగీతం, నృత్యాలు, విభిన్న వంటకాలతో పాటు 100కి పైగా ప్రసిద్ధ బ్రాండ్లు ఇందులో పాల్గొంటున్నాయి. ఆగస్టు 14న 'భజన్ జమ్మింగ' సంగీత కార్యక్రమం, ఆగస్టు 15న లైవ్ కాన్సర్ట్, స్థానిక ప్రతిభావంతుల ప్రదర్శనలు, ఆగస్టు 16న గ్రాండ్ ఫినాలేలో భాగంగా ఆశా జీ, కిషోర్ దా, రఫీ సాహబ్‌లకు ప్రత్యేక నివాళులర్పిస్తూ 'జుగల్బందీ' సంగీత విభావరి ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో స్వాతి క్రిస్తమ్ ప్రత్యేక ప్రదర్శనలు ఇవ్వనున్నారు. న్యూయార్క్ లైఫ్ ఎగ్జిక్యూటివ్ పార్టనర్ తీవన్ తైవకుమా సహకారం అందిస్తున్నారు. ఆశాజ్యోతి సంస్థ ఈ కార్యక్రమంలో భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఇతర వివరాలకు సలేహ (848-213-1014), రాజ్ (732-997-8068), మలార్ (952-373-4041)ను సంప్రదించవచ్చు.




## ఒమన్ భారత రాయబార కార్యాలయం

# ప్రత్యేక ఫొటోగ్రఫీ పోటీలు

### - ఈ నెల 8 వరకు దరఖాస్తులకు అవకాశం

మస్కట్: ఒమన్ భారత రాయబార కార్యాలయం (ఎంబసీ ఆఫ్ ఇండియా) "ఇండియా త్రూ మై లెన్స్" పేరుతో ప్రత్యేక ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తోంది. ఒమన్ సుల్తానేట్‌లో నివసిస్తున్న అన్ని వయసుల్లో ఫొటోగ్రఫీలో ఆసక్తిగల వారు ఈ పోటీలో పాల్గొనవచ్చని ఎంబసీ ప్రకటించింది. ఈ పోటీలో భారతదేశాన్ని తమదైన దృక్కోణంలో ప్రతిబింబించే ఫొటోలను పంపించాలని నిర్వాహకులు కోరుతున్నారు. భారతదేశంలోని అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు, సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వం, రంగుల సంప్రదాయాలు, శాస్త్ర సాంకేతిక రంగంలోని విజయాలు, ఆధునిక పట్టణ అభివృద్ధి వంటి అంశాలను ప్రతిబింబించే చిత్రాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. పోటీలో ఎంపికైన తొలి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలను 2026 ఆగస్టు 15న జరిగే భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఘనంగా సత్కరించనున్నారు. అలాగే ఎంపికైన ఇతర ఉత్తమ ఫొటోలను కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రదర్శించి ఫొటోగ్రాఫర్లను అభినందించనున్నారు. ఫొటోలను పంపేందుకు చివరి తేదీ 2026 ఆగస్టు 8. ఆసక్తి గల వారు తమ ఎంట్రీలను seconds ecinfo@gmail. comకు పంపాలని భారత రాయబార కార్యాలయం సూచించింది.



## 'ప్రధాని నిర్ణయంతో నా కుమార్తెకు పునర్జన్మ'

నీట్ పేపర్ల లీక్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన నిరసనల్లో భాగంగా ప్రధాని మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు నోయిడా పోలీసులు ఓ బాలికపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే ఆమె తన తప్పు తెలుసుకుని ప్రధాని మోదీకి క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై బాలిక తల్లి స్పందిస్తూ.. తన కుమార్తెను క్షమించినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేశారు. "ప్రధాని క్షమించడంతో నా కుమార్తెకు కొత్త జీవితం లభించింది. అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించినా.. క్షమించి ఆయన గొప్ప మనసును చాటుకున్నారు. ఇవాళ నా కుమార్తె పుట్టినరోజు. ఆమెకు ప్రధాని అత్యంత గొప్ప కానుకగా కొత్త జీవితాన్ని ఇచ్చారు. ఈరోజు ఆమెకు పునర్జన్మ లభించింది" అని పేర్కొన్నారు.

మైనర్లను సోషల్ మీడియా వాడకుండా.. నిరసనల్లో పాల్గొనకుండా నిషేధం విధించాలని బాలిక తల్లి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తన కుమార్తెపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో పోలీసులు ఆమె వయసు 25 ఏళ్లుగా నమోదు చేశారని.. కానీ ఆమె వయసు 15 ఏళ్లేనని పేర్కొన్నారు. తన కుమార్తెపై నమోదు చేసిన కేసును కొట్టివేయించాలని ప్రధానిని కోరారు. తప్పు తెలుసుకొని క్షమాపణ చెప్పినప్పటికీ.. ఆమెకు సోషల్ మీడియాలో బెదిరింపులు వస్తున్నాయన్నారు. ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా బాలిక మరోసారి ప్రధాని మోదీకి క్షమాపణలు తెలియజేసింది. నిరసనల్లో భాగంగా కొందరి ప్రభావానికి లోనై ప్రధానికి వ్యతిరేకంగా చెడు మాటలు మాట్లాడానని పేర్కొంది.




## 5న సీజేపీ కీలక భేటీ

### భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం

కాక్రోచ్ జనతా పార్టీ తదుపరి కార్యాచరణపై దృష్టి సారించింది. పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే నివాసమైన మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో 5న కోర్ కమిటీ సమావేశం జరగనుంది. వాలంటీర్లు, విద్యార్థుల అభిప్రాయాలను సేకరించి సమావేశానికి రావాలని సభ్యులు నిర్ణయించుకున్నారు. ఈ ఉద్యమాన్ని క్షేత్రస్థాయికి ఎలా తీసుకెళ్లాలి, విద్యార్థులపై నమోదైన కేసుల ఉపసంహరణ విషయమై కేంద్రంపై ఎలా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చించే అవకాశముంది. అనంతరం విలేకరుల సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నారు. ఇదిలా ఉండగా స్నేహితుల దినోత్సవం సందర్భంగా చిన్నారులతో కలిసి దీప్కే ఆదివారం వేడుకలు నిర్వహించారు

నీట్ ఎఫెక్ట్.. రూ. 7.5 కోట్లతో భద్రతకు టెండర్ల ఆహ్వానం

నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వివాదం నేపథ్యంలో ఎన్టీఏ పరీక్షల భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తోంది. ప్రధాన కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయాలు, సర్వర్ గదులు, స్ట్రాంగ్‌రూంలు, ప్రశ్నపత్రాల నిల్వ కేంద్రాలకు 24 గంటల భద్రత కల్పించేందుకు సుమారు రూ. 7.5 కోట్లతో టెండర్‌ను ఆహ్వానించింది. రెండేళ్లపాటు అమలయ్యే ఈ ఒప్పందానికి ఆగస్టు 17 వరకు బిడ్లు స్వీకరించనుంది. భద్రతతో పాటు హౌస్‌కీపింగ్, సెక్యూర్ ప్రింటింగ్ (అత్యంత సురక్షితంగా ప్రశ్నపత్రాల ముద్రణ) కోసం టెండర్లను ఆహ్వానిస్తోంది.

# దేశంలో 'నషా ముక్త్' యుద్ధం!

### డ్రగ్స్‌పై నరేంద్ర మోదీ యుద్ధభేరి.. 100 వారాల జాతీయ కార్యక్రమానికి శ్రీకారం

దేశంలో పెరిగిపోతున్న మాదకద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమాన్ని తెరపైకి తెచ్చింది. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్' పేరుతో సాగే ఈ 100 వారాల జాతీయస్థాయి కార్యక్రమాన్ని ఆదివారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని వీడి, డ్రగ్ ఫ్రీ ఇండియా నిర్మాణంలో భాగస్వాములు కావాలని దేశ యువతకు ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజలను భాగస్వాములను చేస్తామని ప్రధాని తెలిపారు.

**జన్ భాగిదారి పేరుతో వంద వారాల కసరత్తు**

దేశాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలంటే మానసికంగా, శారీరకంగా దృఢత్వం కలిగిన యువత అవసరమని మోదీ అభిప్రాయపడ్డారు. 'జన్ భాగిదారి' పేరుతో మొదలయ్యే ఈ వంద వారాల కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్పోర్ట్స్ ఈవెంట్‌లు, వాకథాన్‌లు, మెడిటేషన్ క్యాంపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, వీధి నాటకాలు, చర్చలు, ఆర్ట్ కాంపిటీషన్‌లు, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యక్రమాల ద్వారా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించనున్నారు.

**సంయుక్తంగా పోరాడాలని పిలుపు**

వ్యక్తులు, కుటుంబాలు, సమాజం, దేశం అంతా కలిసికట్టుగా డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ విషయంలో అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. డ్రగ్స్ రహిత భారత్ కోసం రాబోయే వంద ఆదివారాల్లో వంద కీలక నిర్ణయాలు, చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల తాత్కాలికంగా శక్తి వచ్చినట్టు అనిపించినా, దీర్ఘకాలంలో కెరీర్లు, కుటుంబాలు నాశనమవుతాయని ఆయన హెచ్చరించారు.

**బానిసలుగా మారిన వారిపై వివక్ష వద్దు**

డ్రగ్స్‌కు బానిసైన వారిపై వివక్ష చూపొద్దని, వారికి తగిన గౌరవం ఇచ్చి జీవితంలో మళ్లీ నిలదొక్కుకునేందుకు అవకాశం కల్పించాలని ప్రధాని కోరారు. కుటుంబ సభ్యులెవరైనా ఈ వ్యసనానికి బానిసలైతే, సమాజం ఏమనుకుంటుందోనన్న భయంతో ఆ విషయాన్ని దాచిపెట్టవద్దని, బదులుగా వైద్య సహాయం అందించి వారిని ఆ అలవాటు నుంచి బయటపడేలా చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలను సరఫరా చేసేవారిపై మాత్రం ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని మోదీ స్పష్టం చేశారు. కోట్లాది రూపాయల విలువైన డ్రగ్స్‌ను ప్రభుత్వం నిరంతరం స్వాధీనం చేసుకుంటోందని వెల్లడించారు.



### నియామక పరీక్షల కుంభకోణాలు..

## 158 కేసులు తేలినా విచారణ నో

- ప్రత్యేక ప్రాసిక్యూటర్లతో వేగవంతం చేయనున్న సీబీఐ




నియామక పరీక్షల్లో అవకతవకలపై దేశవ్యాప్తంగా అనేక కేసులను సీబీఐ దర్యాప్తు చేస్తోన్న సంగతి తెలిసిందే. వీటికి సంబంధించి 158 కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ, ఇవి వివిధ కోర్టుల్లో ఇంకా విచారణ దశకే చేరుకోలేదని తెలిసింది. వీటిలో కొన్ని రెండు దశాబ్దాల నాటి కేసులు ఉండటం గమనార్హం. దీంతో వీటిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేయాలని కోరుతూ అన్ని హైకోర్టులను ఆశ్రయించాలని కేంద్ర దర్యాప్తు సంస్థ నిర్ణయించినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దర్యాప్తు పూర్తయినప్పటికీ కేసులు సంవత్సరాల తరబడి పెండింగులో ఉండటంవల్ల సాక్షులు వృద్ధాప్యంలోకి చేరడం, అందుబాటులో లేకుండా పోవడం, జ్ఞాపకశక్తి మందగించడం, నిందితుల గుర్తింపు కష్టతరం కావడంతోపాటు సాక్ష్యాలు మారిపోయే అవకాశం ఉంటుందని ప్రభుత్వాధికారులు చెబుతున్నారు.

నీట్ పేపర్ లీక్ దోషులను శిక్షించడం, పరీక్షల్లో సంస్కరణలు తీసుకురావాలని కోరుతూ ఇటీవల ఢిల్లీసహా దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు జరిగాయి. ఈ ఆందోళనల నేపథ్యంలోనే అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో సంబంధిత చట్టంలో మార్పులు చేసిన కేంద్ర ప్రభుత్వం, నిర్దిష్ట సమయంలో కేసుల విచారణ పూర్తిచేసేలా నిబంధనలు రూపొందించింది. ప్రధాని మోదీ కూడా ఇటీవలే పరీక్షల్లో అవకతవకల కేసుల విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. ఇందులో భాగంగా కలకత్తా హైకోర్టు ఇప్పటికే నీట్ పేపర్ లీక్ కేసుల కోసం ఐదు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను (కోల్‌కతాలో మూడు, పోర్ట్ బ్లెయిర్‌లో రెండు) ఏర్పాటు చేసింది. చార్జ్‌షీట్ దాఖలైన మూడు నెలల్లోగా ఈ కేసుల విచారణ ముగించాలని ఆదేశించింది.

ఈ నేపథ్యంలోనే సుదీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసుల విచారణను వేగవంతం చేసేందుకు సీబీఐ చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేక ప్రాసిక్యూటర్లను నియమించడంతోపాటు అవసరమైన అన్ని వనరులను అందుబాటులో ఉంచుతామని హైకోర్టులకు తెలియజేయనున్నట్టు సమాచారం.

నియామక పరీక్షల్లో అవకతవకలకు సంబంధించి దేశ రాజధానిలోనే 2000 సంవత్సరం నుంచీ దాదాపు 25 కేసులు విచారణ దశలో ఉన్నట్టు తెలిసింది. వీటిలో ఎయిమ్స్ పీజీ నియామక పరీక్ష (2010-11), ఢిల్లీ యూనివర్సిటీ మెడికల్-డెంటల్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (2011), క్యాట్ (2004), ఎస్ఎస్సీ (2013), టీచర్స్ రిక్రూట్‌మెంట్ కేసులు ఉన్నాయి. మిగతా రాష్ట్రాల్లోనూ ఇలాంటి కేసులు పెద్ద సంఖ్యలో పెండింగులో ఉన్నాయి. తమిళనాడులో 14, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లలో పది చొప్పున, రాజస్థాన్‌లో ఎనిమిది, జార్ఖండ్, కర్ణాటకల్లో ఐదు చొప్పున, హిమాచల్ ప్రదేశ్ (2022 కానిస్టేబుల్ నియామక కేసుసహా), జమ్మూ కశ్మీర్‌లలో మూడేసి, మహారాష్ట్రలో మూడు (వీటిలో రెండు నీట్ 2024కు సంబంధించినవి) కేసులు ఉన్నట్టు తెలిసింది.

## మహిళపై పులి పంజా

- నిద్రిస్తున్న సమయంలో నోట కరచుకుని పలాయనం
- కన్హా నేషనల్ పార్క్ పరిధిలో ఘటన

మధ్యప్రదేశ్ బాలాఘాట్ జిల్లా ఖాపా రేంజ్ పరిధి పర్రాపూర్ బైగోటోలా (కన్హా నేషనల్ పార్క్ పరిధి)లో దారుణం చోటుచేసుకుంది. గుడిసెలో నిద్రిస్తున్న మహిళను శనివారం అర్ధరాత్రి పులి లాక్కెళ్లి, తీవ్రంగా గాయపరిచింది. ఘటనలో మహిళ మరణించింది. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామంలో సుగ్ని బాయ్ దుర్వే (30) కుటుంబంతో కలిసి గుడిసెలో ఉంటోంది. గుడిసెకు తలుపు లేదు. ఈ క్రమంలో రాత్రి గుడిసెలోకి పులి చొరబడింది. నిద్రిస్తున్న సుగ్ని తలను నోట కరుచుకుని పులి వెళ్లిపోయింది. ఈ క్రమంలో బాధిత మహిళ అరుపులు విన్న కుటుంబ సభ్యులు లేచారు. చుట్టుపక్కల వారిని సాయం కోసం గట్టిగా అరిచారు. దీంతో అప్రమత్తమైన వారు మహిళను రక్షించేందుకు ప్రయత్నించారు. టార్చ్‌లు, కర్రలతో రాత్రి పూట ఆ మహిళను ఎత్తుకెళ్లిన పులి కోసం గాలించారు. ఆలోపే ఆ మహిళ తల భాగం నోట్లో పెట్టుకున్న పులి, ఆమెను 300 మీటర్ల దూరంలోని అటవీ ప్రాంతానికి లాక్కెళ్లింది. అందరూ వెంబడించడంతో కొద్దిసేపటి తర్వాత ఆమెను విడిచిపెట్టి, పులి అడవిలోకి వెళ్లిపోయింది.

# వెనక్కితగ్గిన అమెరికా

## ఇరాన్‌పై దాడి ప్రణాళికలు రద్దు.. కీలక ప్రకటన చేసిన ట్రంప్.. ఒప్పందానికే మొగ్గు

ఇరాన్‌పై యుద్ధం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ దేశంపై తలపెట్టిన సైనిక దాడి ప్రణాళికలను రద్దు చేసుకుంటున్నట్టు వెల్లడించారు. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవడం, ఇరాన్ అణు ముప్పును అంతం చేయడం వంటి అంశాలతో కూడిన ప్రతిపాదిత ఒప్పందాన్ని ఖరారు చేయడానికి మరింత సమయం కావాలని ఇరాన్‌తోపాటు ఇతర పశ్చిమాసియా దేశాలు కోరినట్టు తెలిపారు. ఒప్పందం వేగంగా ఖరారైతేనే అమెరికా దాడులకు విరామం కొనసాగుతుందని ట్రంప్ పేర్కొన్నారు. "రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఎన్నడూ చూడని స్థాయిలో సైనికశక్తితో ఇరాన్‌పై దాడి చేయడానికి అమెరికా సన్నద్ధంగా ఉంది. మేము కొట్టే దెబ్బను ఇక భరించలేమని వారే మమ్మల్ని వేడుకుంటారు. అయినప్పటికీ టెహ్రాన్‌పై దాడులు నిలిపివేయాలని నిర్ణయించుకున్నాం. ఒప్పందంలోని అంశాలపై



ఒక అవగాహనకు వచ్చినందున దాడులను నిలిపివేయాలని ఇరాన్‌సహా గల్ఫ్ దేశాలు మమ్మల్ని కోరాయి. దాంతో ప్రపంచ ప్రయోజనాలను, ఇరాన్ మనుగడను దృష్టిలో పెట్టుకుని దాడులను తాత్కాలికంగా ఆపివేస్తున్నాం. యుద్ధాన్ని ముగించి ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా అంగీకరించారు" అని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై ఇజ్రాయెల్ ఎలాంటి బహిరంగ ప్రకటన చేయలేదు. ఈ వారాంతంలో తమ దేశంపై ఎలాంటి సైనిక చర్యలకు దిగవద్దని ఇరాన్ శనివారం అమెరికాను హెచ్చరించింది. ఒకవేళ అగ్రరాజ్యం దాడులకు పాల్పడితే తమ ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని పేర్కొంది. సౌదీ అరేబియా, యూఏఈలోని చమురు క్షేత్రాలతోపాటు ఖతార్, ఇజ్రాయెల్‌లోని గ్యాస్ క్షేత్రాలను బూడిద చేస్తామని హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే అమెరికా నుంచి తాజా ప్రకటన వెలువడింది. మరోవైపు ఒప్పందంలోని అంశాలపై ఖతార్, పాకిస్థాన్ విడివిడిగా అమెరికా, ఇరాన్ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి.



# ఇండోనేసియాలో ఫెర్రీ దగ్ధం

## ఐదుగురి దుర్మరణం.. 41మంది గల్లంతు

ఇండోనేసియాలోని మదురా ద్వీపం సమీపంలో ఒక ఫెర్రీ అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో ఐదుగురు మృతిచెందగా, మరో 41 మంది గల్లంతయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫెర్రీలో 271 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. ఆదివారం ఇండోనేసియా తీరంలో ఈస్ట్ జావా ప్రావిన్స్ నుంచి దక్షిణ సులావేసిలోని మకస్సార్‌కు బయలుదేరిన ఈ ఫెర్రీలో, కొన్ని గంటల ప్రయాణం తర్వాత ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే సిబ్బంది ఇండోనేసియా ఎమర్జెన్సీ సర్వీసులకు సమాచారం ఇచ్చారు. సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. మొత్తం 225 మందిని క్షేమంగా కాపాడారు. ఐదుగురు మృతదేహాలు లభించగా, 41 మంది జాడ ఇంకా తెలియరాలేదు. గల్లంతైనవారి కోసం గాలింపు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. అగ్నికి కారణాలపై స్పష్టత రాలేదని, దర్యాప్తు అనంతరమే పూర్తి వివరాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. మంటలు అంటుకోగానే ప్రయాణికులు ఫెర్రీ ముందు భాగానికి పరుగెత్తుకెళ్లి, సమీపంలోని నౌకల వారిని సాయం కోరారు. గత ఏడాది కూడా ఇండోనేసియాలో ఇలాంటి ఫెర్రీ అగ్నిప్రమాదం జరిగింది. అప్పుడు ముగ్గురు మృతిచెందగా, 150 మందిని బృందాలు కాపాడాయి. ఇటీవలి కాలంలో ఇండోనేసియా ఫెర్రీలు పదేపదే అగ్నిప్రమాదాలకు గురవుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి.



# బ్రాడ్ పీక్‌పై హిమపాతం

## పర్వతారోహకుడు నిర్మల్ పుర్జా దుర్మరణం

నిర్మల్ పుర్జా బృందంలోని నలుగురి మృతదేహాలు లభ్యం

ప్రపంచ ప్రఖ్యాత పర్వతారోహకుడు నిర్మల్ పుర్జా మృతిచెందారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని బ్రాడ్ పీక్ పర్వతాన్ని అధిరోహిస్తుండగా హిమపాతం సంభవించి ఆయన మృతిచెందినట్టు ఎలైట్ ఎక్స్‌పెడిషన్ సంస్థ ధ్రువీకరించింది. పుర్జా నేతృత్వంలో వెళ్లిన పదిమంది పర్వతారోహకుల బృందం ఈ ప్రమాదంలో గల్లంతు కాగా, ఇప్పటివరకు నలుగురి మృతదేహాలను అధికారులు గుర్తించారు. నేపాల్‌లో జన్మించిన నిర్మల్ పుర్జా బ్రిటన్ గుర్ఖా బ్రిగేడ్‌లో మాజీ సభ్యుడిగా పనిచేశారు. పర్వతారోహణపై మక్కువ ఉన్న ఆయన అనేక సాహసోపేత యాత్రలను విజయవంతంగా పూర్తిచేశారు. ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది వేల మీటర్లకుపైగా ఎత్తయిన 14 పర్వతాలను కేవలం ఏడు నెలల్లో అధిరోహించి 2019లో చరిత్ర సృష్టించారు. అనంతరం 2021 శీతాకాలంలో కే2 పర్వతాన్ని అధిరోహించి ఘనత సాధించిన బృందంలోనూ పుర్జా ఒకరు. ఆయన సాహసాలపై '14 పీక్స్: నథింగ్ ఈజ్ ఇంపాజిబుల్' పేరుతో నెట్‌ఫ్లిక్స్‌లో డాక్యుమెంటరీ కూడా వచ్చింది. కారాకోరం పర్వతశ్రేణిలో ఒకటైన బ్రాడ్ పీక్ 8,051 మీటర్ల ఎత్తుతో ప్రపంచంలో 12వ ఎత్తయిన పర్వతంగా గుర్తింపు పొందింది. అత్యంత సవాళ్లతో కూడిన ఈ పర్వతాన్ని అధిరోహించేందుకు పుర్జా నేతృత్వంలో పదిమంది సభ్యుల బృందం బయలుదేరింది. ఏడు వేల అడుగుల ఎత్తులో ఉండగా భారీ హిమపాతం తాకి వీరంతా గల్లంతయ్యారు. వీరిలో ఆరుగురు నేపాల్ వాసులు కాగా, పాకిస్థాన్, ఒమన్, అమెరికా, చైనాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు.

# చైనాలో ప్రవాస భారతీయుల గోడు

## వీసాలు, దుష్ప్రచారంపై ఆందోళన.. స్పందించిన రాయబారి దొరైస్వామి

చైనాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రవాస భారతీయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోందని, నిపుణులకు వర్క్ వీసాలను నిరాకరించడం, జీవిత భాగస్వాముల ఉపాధిపైనా ఆంక్షలు వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రవాసులు ఆరోపించారు. చైనాలోని భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రవాసులు అధికారుల ముందు తమ ఆందోళనలను వ్యక్తం చేశారు. ప్రవాస భారతీయులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు చైనాలోని భారత రాయబార కార్యాలయం ఇటీవల ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. భారత రాయబారి విక్రమ్ దొరైస్వామితోపాటు మరో ఇద్దరు కాన్సులర్ అధికారులు ప్రవాసులతో మాట్లాడారు.



భారతీయుల ఆహార అలవాట్లు, సంప్రదాయాలను లక్ష్యంగా చేసుకుని దూషిస్తున్న కంటెంట్ చైనా సోషల్ మీడియాలో పెరుగుతోందని వారు తెలిపారు. వీటితోపాటు భారత నిపుణులకు తక్కువ సంఖ్యలో ఉద్యోగ వీసాలను చైనా జారీ చేస్తోందన్నారు. కాన్సులర్ సంబంధిత సేవల్లోనూ ఇబ్బందులు తప్పడం లేదని వాపోయారు. దీనికి దొరైస్వామి స్పందిస్తూ, ఈ తరహా కంటెంట్ పెరగడంపై చైనా ప్రభుత్వం కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోందని, దీనిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. తప్పుడు ప్రచారాలను సమర్థంగా తిప్పికొట్టేందుకు సోషల్ మీడియా ఖాతాల ద్వారా వాస్తవాలను వెల్లడిస్తున్నామన్నారు. విభిన్న భారతీయ సంప్రదాయాలు, వంటకాలను ప్రదర్శించేందుకు స్థానికంగా మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.



పెరూలోని నాజ్కా నగర సమీపంలో పర్యాటక విమానం కుప్పకూలి 13 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రఖ్యాత నాజ్కా లైన్స్‌ను ఆకాశం నుంచి చూడాలని వీరు విమానం ఎక్కారు. అయితే.. వీరి ప్రయాణం విషాదాంతంగా మారింది. మృతుల్లో ఇద్దరు జర్మనీ, ఇద్దరు స్పెయిన్, ఏడుగురు ఇటలీ, ఇద్దరు విమాన సిబ్బంది ఉన్నట్టు సమాచారం. సమీపంలోని ఇకా నగరం నుంచి నాజ్కా లైన్స్ వీక్షించేందుకు విమానంలో ప్రయాణికులు బయలుదేరారు. పెరూ ఎడారి నేల మీద వేల ఏళ్ల కిందట చెక్కిన నాజ్కా లైన్స్‌ను ఆకాశం నుంచి చూడాలని ఆశతో వెళ్లిన వారికి అదే చివరి ప్రయాణంగా మారింది. బయలుదేరిన కొద్ది సేపటికే విమానం ఓ పొలంలో కుప్పకూలింది. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.



# వాషింగ్టన్‌లో కార్చిచ్చు

వాతావరణ మార్పుల ప్రభావంతో అమెరికా, కెనడాల్లో కార్చిచ్చులు ఉధృతంగా కొనసాగుతున్నాయి. వాషింగ్టన్ రాష్ట్ర పరిధిలోని అటవీ ప్రాంతంలో మంటలు తీవ్ర విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఇప్పటివరకు 4.5 లక్షల ఎకరాల విస్తీర్ణంలోని చెట్లు కాలి బూడిదయ్యాయి. మంటలు సమీప నగరాలకు కూడా వ్యాపిస్తుండటంతో పరిస్థితిని అదుపులోకి తేవడానికి నాలుగు వేల మంది అగ్నిమాపక సిబ్బంది శ్రమిస్తున్నారు. తూర్పు వాషింగ్టన్‌లో సుమారు 2.3 లక్షల మంది నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. శనివారం మధ్యాహ్నం మంటలు ఒక్కసారిగా చెలరేగాయని అధికారులు తెలిపారు. వాషింగ్టన్‌లో సుమారు నాలుగు వేల నివాసాలకు ముప్పు పొంచి ఉందన్నారు. స్పోకేన్ ప్రాంతంలో మంటలు విస్తరించడంతో 200 ఇళ్లు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులను ఖాళీ చేయించినట్టు మేయర్ లిసా బ్రౌన్ తెలిపారు. ఐదు కోట్ల మందికి పైగా అమెరికన్లపై ఈ కార్చిచ్చు ప్రభావం చూపనున్నట్టు పేర్కొన్నారు. తూర్పు వాషింగ్టన్‌సహా పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు జాతీయ వాతావరణ కేంద్రం రెడ్ ఫ్లాగ్ హెచ్చరిక జారీచేసింది.



# పతకం కరవు తీర్చండి

## జెర్సీ వివాదం పక్కనెట్టి.. 50ఏళ్ల నిరీక్షణకు తెరదించాలంటున్న దిగ్గజ గోల్ కీపర్

పురుషుల హాకీ ప్రపంచ కప్ ఆగస్టు 15 నుంచి 30 వరకు జరగనుంది. టోర్నీకి బెల్జియం, నెదర్లాండ్స్ సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ క్రమంలోనే వరల్డ్ కప్‌నకు ముందు భారత పురుషుల, మహిళల జాతీయ జట్ల జెర్సీని నీలంనుంచి కాషాయం రంగులోకి మార్చడం వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో భారత జట్టుకు దిగ్గజ గోల్కీపర్ పీ ఆర్ శ్రీజేశ్ కీలక సూచన చేశాడు. అనవసరమైన జెర్సీ వివాదాన్ని పక్కన పెట్టి ప్రపంచ కప్ పతకం కోసం భారత్ 50 ఏళ్ల నిరీక్షణకు తెరదించేలా ప్రదర్శన చేయడంపై దృష్టి సారించాలన్నాడు. ఈ టోర్నీలో భారత జట్టు ఒక్కసారి మాత్రమే ఛాంపియన్‌గా నిలిచింది. 1975లో పాక్‌ను ఓడించి విజేతగా అవతరించింది. తర్వాత ఒక్క పతకం కూడా సాధించలేదు.

### 15నుంచి హాకీ వరల్డ్ కప్

"నిజం చెప్పాలంటే, అసలు సమస్య ఏమిటో నాకు మొదట్లో అర్థం కాలేదు. ఎందుకంటే 2014, 2018 ప్రపంచ కప్‌ల సమయంలో కూడా జెర్సీ రంగు మారింది. మా శిక్షణ జెర్సీ నారింజ రంగులోనే ఉండేది. మరి ఈసారి ప్రపంచ కప్‌నకు ముందు దీనిపై ఇంత చర్చ ఎందుకు జరుగుతోంది? అది కాషాయ రంగు అయినందుకా? లేక కేవలం రంగు మారినందువల్లా? సమస్య జెర్సీ రంగుతోనే అయితే గతంలోనూ దీని గురించి చర్చ జరగాల్సింది. జెర్సీ రంగు మార్చడంతో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ, చెబుతున్న కారణం వింతగా ఉంది. బ్లూ సింథటిక్ మైదానంలో ఆటగాళ్లు బాగా కనిపించేందుకే జెర్సీ రంగును మార్చినట్లయితే మళ్లీ బ్లూ జెర్సీని ఎప్పుడూ ధరించకూడదు.

క్రీడలను రాజకీయాలకు దూరంగా ఉంచాలి. భారత జట్టు ఇప్పుడు యూరప్‌లో ఉంది. వారు ఈ విషయాలన్నింటినీ పక్కనపెట్టి టోర్నమెంట్‌పై దృష్టిపెట్టాలి. పతకం కోసం 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం. ఇప్పుడు సువర్ణావకాశం వచ్చింది. మన పూల్లో ఇంగ్లాండ్ మాత్రమే బలమైన జట్టు. సునాయసంగా సెమీ ఫైనల్స్‌కు వెళ్లే అవకాశముంది. ఇలాంటి ఛాన్స్ మళ్లీ రాదు. ఆటగాళ్లు అత్యుత్తమ ప్రదర్శన చేసి 50 ఏళ్ల పతక నిరీక్షణకు ముగింపు పలకాలి" అని శ్రీజేశ్ పేర్కొన్నాడు. ఈ వరల్డ్ కప్‌లో పూల్ డిలో ఉన్న భారత్ ఆగస్టు 15న వేల్స్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. 17న ఇంగ్లాండ్, 19న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. చివరగా 2023లో జరిగిన వరల్డ్ కప్‌లో భారత్ తొమ్మిదో స్థానంలో నిలిచింది.

# ముగిసిన కామన్వెల్త్

- ఆఖరిరోజు భారత్‌కు నిరాశ..
- 39 పతకాలతో స్వదేశానికి టీమిండియా
- మెరుపులు మెరిపించిన బాక్సర్లు
- గ్లాస్గో కామన్వెల్త్‌లో భారత్‌కు నాలుగో స్థానం

ప్రతిష్ఠాత్మక కామన్వెల్త్ క్రీడల్లో ఆఖరి రోజు భారత అథ్లెట్లు నిరాశపరిచారు. జుడోలో ఆశలు రేపిన ఇష్రూప్ నారంగ్, పారా సైక్లిస్ట్ లిషా దాస్‌లు విఫలమవ్వడంతో వీరిద్దరి ఈవెంట్లలో పతకం రాలేదు. దాంతో నలభైకి పైగా మెడల్స్ సాధించాలనుకున్న భారత బృందం ఆశ నెరవేరలేదు. పదో రోజు బాక్సర్లు ఏడు స్వర్ణాలు, రెండు రజతాలు సాధించగా, జుడోలో ఉన్నాటి శర్మ గెలిచిన కాంస్యంతో టీమిండియా టోర్నీని ముగించింది. 126 మంది బృందంతో వెళ్లినప్పటికీ, చివరకు 39 పతకాలతో సగర్వంగా స్వదేశానికి తిరిగిరానుంది.

గ్లాస్గో ఆతిథ్యమిచ్చిన ఈ కామన్వెల్త్ గేమ్స్‌లో ఆఖరి రోజు మరిన్ని పతకాలు వస్తాయని ఆశించినా, భారత్‌కు నిరాశే మిగిలింది. పదో రోజు గెలిచిన మెడల్స్‌తోనే సరిపెట్టుకున్న టీమిండియా 39 పతకాలతో స్వదేశానికి తిరిగి రానుంది. బాక్సర్లు, వెయిట్‌లిఫ్టర్ల పుణ్యమా అని 13 స్వర్ణాలు, 17 రజతాలు, 9 కాంస్యాలు దక్కాయి. ఆశించిన స్థాయిలో పతకాలు రాకున్నా, ఈసారి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది భారత్. 57 కిలోల బాక్సింగ్‌లో పసిడి కొల్లగొట్టిన జాస్మినే లంబోరియా ముగింపు వేడుకల్లో భారత జాతీయ పతాకాన్ని చేబూని ముందు నడవనుంది.

భారత పతక విజేతలు

స్వర్ణం: మీరాబాయి చాను (వెయిట్‌లిఫ్టింగ్, 48 కిలోలు), ప్రీతి పవార్ (బాక్సింగ్, 54 కిలోలు), జాస్మినే లంబోరియా (బాక్సింగ్, 57 కిలోలు), సాక్షి చౌదరి (బాక్సింగ్, 51 కిలోలు), ప్రియా ఘంఘాస్ (బాక్సింగ్, మహిళల 60 కిలోలు), సచిన్ సివాగె (బాక్సింగ్, 60 కిలోలు), అస్మితా దే (జుడో), హర్ష్ సింగ్ (జుడో), సోమన్ రానా (పారా షాట్‌పుట్), షర్మిలా ధన్కర్ (పారా షాట్‌పుట్), దిలిప్ గవిట్ (పారా అథ్లెటిక్స్), అరుంధతి చౌదరీ (బాక్సింగ్, 70 కిలోలు), అంకుశ్ పంగాల్ (బాక్సింగ్, 80 కిలోలు)

రజతం: నీరజ్ చోప్రా (జావెలిన్ త్రో), జుడుమని సింగ్ (బాక్సింగ్, 55 కిలోలు), మొహమ్మద్ బసిల్ (పారా అథ్లెటిక్స్), సర్వేశ్ కుషారే (హై జంప్), గుల్వీర్ సింగ్ (మారథాన్), ప్రవీణ్ చిత్రవేల్ (ట్రిపుల్ జంప్), నరేంద్ర బెర్వాల్ (బాక్సింగ్, 90+ కిలోలు), లొవ్లీనా బొర్గొహైన్ (బాక్సింగ్, 75 కిలోలు), శుభమ్ జులియా (పారా షాట్‌పుట్)

కాంస్యం: గుల్వీర్ సింగ్ (అథ్లెటిక్స్), యశ్వీర్ సింగ్ (జావెలిన్ త్రో), శిల్పా శ్యాల (పారా అథ్లెట్), లొవ్లీనా బొర్గొహైన్ (బాక్సింగ్, 75 కిలోలు), ఉన్నాటి శర్మ (జుడో), సెల్వ ప్రభు తిరుమరన్ (ట్రిపుల్ జంప్), తేజస్విన్ శంకర్ (డెకథ్లాన్)



# తదుపరి లక్ష్యం 'ఆసియాన్'

కామన్వెల్త్ క్రీడల్లో వరుసగా మూడో స్వర్ణం సాధించిన భారత వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను స్వదేశానికి చేరుకుంది. దిల్లీ విమానాశ్రయంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చాను మాట్లాడారు. సెప్టెంబరులో మొదలయ్యే ఆసియా క్రీడల్లో పతకం సాధించడమే తన లక్ష్యమని పేర్కొంది. "పతకం సాధించడం చాలా సంతోషాన్నిస్తుంది. కానీ అది చాలా కష్టమైనది కూడా. ఒత్తిడి, బాధ్యత మరింత పెరుగుతుంది. రాబోయే పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాల్సి ఉంటుంది. ఆసియా క్రీడల్లో పతకం సాధించడం నాకు చాలా ముఖ్యం. ఇంతకుముందెన్నడూ ఆసియా గేమ్స్ నేను పతకం గెలవలేదు. కాబట్టి.. అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నిస్తా. అక్కడ పతకం సాధించడమే నా నెక్స్ట్ టార్గెట్. కొంతమంది అథ్లెట్లు పతకం గెలిచినప్పుడు చాలా సంతోషిస్తారు. కానీ నాకు పతకం గెలవడం బలాన్నిస్తుంది. తదుపరి మెడల్ గెలవడానికి మరింత కష్టపడాలని అనుకుంటున్నాను. ఆసియా క్రీడల సమయానికి గాయాల బారిన పడకుండా ఉండటమే కీలకం. ఈ టోర్నమెంట్ కోసం ప్రత్యేక శిక్షణ ఏమీ అవసరం లేదు. సాధారణ శిక్షణ సరిపోతుంది" అని 31 ఏళ్ల మీరాబాయి చాను తెలిపింది.

# ఆ ఆలోచనే లేదు నాకు..

- జట్టులోకి రావాలన్న అంశంపై క్లారిటీ ఇచ్చిన భువనేశ్వర్ కుమార్
- ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ పేసర్..
- ప్రవీణ్ కుమార్‌ను స్ఫూర్తిగా తీసుకున్నానని వెల్లడి



సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌కు మళ్లీ జాతీయ జట్టులో అవకాశం ఇవ్వాలనే చర్చ నడుస్తోంది. అయితే, ఈ వెటరన్ బౌలర్ మాత్రం తనకు అలాంటి ఆలోచనలు ఏమీ లేవని స్పష్టం చేశాడు. ప్రస్తుతం తన జీవితం సాఫీగానే సాగుతోందని వెల్లడించాడు. భువనేశ్వర్ చివరిసారిగా 2022లో భారత్ తరఫున ఆడాడు. ప్రస్తుతం ఐపీఎల్‌తోపాటు దేశవాళీ క్రికెట్‌లోనే ఆడుతున్నాడు. ఇటీవల ముగిసిన సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండోసారి విజేతగా నిలవడంలో భువీ కీలక పాత్ర పోషించాడు.

"నేను ఇప్పటికే భారత్ జట్టుకు ఆడాను. ఇంకా ప్రత్యేకంగా సాధించాల్సిందేమీ లేదు. మళ్లీ అవకాశం వస్తే గొప్పగా భావిస్తా. కానీ ఆ అనుభవం ఇప్పటికే ఉంది. ఐపీఎల్ ఆడుతున్నా, అలాగే దేశవాళీలోనూ బరిలోకి దిగుతున్నా. గతంలో యూపీ టీ20 లీగ్ కూడా ఆడా. ఇప్పుడు నేను చాలా ప్రశాంతంగా ఉన్నా. అందుకు నా కుటుంబానికే క్రెడిట్ ఇవ్వాలి. ఇంట్లో క్రికెట్ గురించి మాట్లాడుకోం. మళ్లీ జాతీయ జట్టుకు వెళ్తే పరిస్థితి ఏంటనేది ఇప్పటివరకు చర్చించుకోలేదు. ఎందుకు సెలక్ట్ కాలేదు, నేనేం పొరపాటు చేశానన్న విషయాలపైనా మాట్లాడుకోలేదు. నాకెలాంటి విచారమూ లేదు" అని భువీ తెలిపాడు.

"దేశంలోని యువ బౌలర్లు, బ్యాటర్లకు ఐపీఎల్ మంచి అవకాశాలు కల్పిస్తోంది. వారిని గుర్తించి, పరిణతి సాధించే వరకూ అండగా నిలుస్తోంది. చాలామంది నైపుణ్యం ఉన్న పేసర్లను వెలుగులోకి తీసుకొచ్చింది. భారత్‌లోని పిచ్‌లు స్పిన్‌కు సహకరిస్తుండటం ఎప్పటినుంచో వస్తోంది. ఓవర్సీస్ పిచ్‌లు పేస్‌కు అనుకూలం. విదేశాల్లో భారత్ మెరుగైన ప్రదర్శన చేయడం వెనుక విరాట్ కోహ్లి, రవిశాస్త్రి పాత్ర కీలకం. టెస్టుల్లో గొప్ప విజయాలు నమోదు చేశాం" అని భువీ గుర్తు చేసుకున్నాడు.

"మాజీ క్రికెటర్ ప్రవీణ్ కుమార్, నేను ఒకే అకాడమీ నుంచి వచ్చాం. నేను అక్కడ చేరేటప్పటికే ప్రవీణ్ స్టేట్ స్థాయి క్రికెట్ ఆడుతున్నాడు. నేను రాష్ట్రస్థాయికి వచ్చేసరికి అతడు టీమ్ ఇండియాలో సభ్యుడయ్యాడు. మా ఇద్దరి బౌలింగ్ శైలి దాదాపు ఒకేలా ఉంటుంది. అకాడమీలో ప్రవీణ్‌ను ప్రశ్నలు అడగాలంటే కాస్త సిగ్గుపడేవాడిని, అందుకే అతడి బౌలింగ్‌ను ఎక్కువగా గమనించేవాడిని. ఇప్పుడు అదంతా గుర్తు చేసుకుంటుంటే నేను చాలా లక్కీ అనిపిస్తుంది. యువ క్రికెటర్లకు ఆటపట్ల ప్రేమ ఉండాలి, అప్పుడే సక్సెస్ సాధించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది" అని భువీ తెలిపాడు.

# చైతన్య రథం సినిమా

సోమవారం 3 ఆగస్టు 2026 X


## స్పైడర్ మ్యాన్.. రికార్డ్ కలెక్షన్స్




ఈ ఏడాది అత్యంత అవైటెడ్ హాలీవుడ్ సినిమాల్లో ఒకటిగా నిలిచిన టామ్ హాలండ్-జెండాయ నటించిన సూపర్ హీరో చిత్రం 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' ఇండియన్ మార్కెట్‌లో భారీస్థాయిలో విడుదలైంది. పాన్ ఇండియా భాషల్లో ప్రదర్శితమైన ఈ చిత్రం, ఇప్పటివరకూ ఏ హాలీవుడ్ సినిమా అందుకోని రికార్డ్ ఓపెనింగ్స్ నమోదు చేసింది. మూడు రోజుల ప్రారంభ రన్‌లోనే రూ.200 కోట్ల మార్క్‌దాటి, హాలీవుడ్ చిత్రాల్లో ఫాస్టెస్ట్ రూ.200 కోట్ల గ్రాసర్‌గా రికార్డ్ నెలకొల్పింది. మూడు రోజుల్లో రూ.216 కోట్ల గ్రాస్ కలెక్షన్ రాబట్టిన చిత్రం, ఆదివారం వసూళ్లతో సులభంగా రూ.250 కోట్ల క్లబ్‌లో చేరనుంది. ఫైనల్ రన్‌లో ఆల్ టైమ్ బిగ్గెస్ట్ హాలీవుడ్ గ్రాసర్‌గా నిలుస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.




## రెట్రో లుక్‌లో దేవీ..

టాలీవుడ్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ ఇప్పుడు హీరోగానూ అడుగులేస్తున్నాడు. 'బలగం' ఫేమ్ దర్శకుడు వేణుతో కలిసి చేస్తున్న తన కెరీర్ తొలి సినిమా 'ఎల్లమ్మ'పై అభిమానుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ మంచి బజ్ క్రియేట్ చేయగా, తాజాగా దేవిశ్రీప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్ స్టన్నింగ్‌గా ఉందని అభిమానులు కొనియాడుతున్నారు. రెట్రో గెటప్‌లో బాగా యంగ్‌గా కనిపిస్తున్న దేవిశ్రీప్రసాద్ లుక్ చిత్రంపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ సినిమాకి ఆయనే సంగీతం అందిస్తుండగా, దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. చిత్రాన్ని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

## పాత్ర నచ్చితేనే ఓకే చేస్తున్నా


'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్‌లో ఆనంది పాత్రతో గుర్తింపు తెచ్చుకున్నారు నటి అవికా గోర్. ప్రముఖ స్టంట్ రియాలిటీ షో 'ఖత్రోన్ కే ఖిలాడి' ద్వారా ఆమె మళ్లీ బుల్లితెరపై సందడి చేయనున్నారు. ఈ షో 15వ సీజన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలు పంచుకున్నారు. "ప్రస్తుతం నేను నా ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఉన్న పాత్రలనే ఎంచుకుంటున్నాను. ఏదోక పాత్ర అని ఒప్పుకోవట్లేదు. 'ఖత్రోన్ కే ఖిలాడి' షో అంత సులభం కాదు. అది శారీరకంగా, మానసికంగా సవాల్‌తో కూడినది. గతంలో ఈ షో 9వ సీజన్‌లో నేను కంటెస్టెంట్‌గా పాల్గొన్నాను. అప్పుడు కొన్ని స్టంట్స్ చేయాలంటే భయమేసింది. వాటితో పోలిస్తే ఈసారి స్టంట్స్ విషయంలో ఫర్వాలేదు. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. త్వరలో టీవీకి సంబంధించి కూడా ఓ ప్రాజెక్ట్ రాబోతోంది. దానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో ప్రకటిస్తాను. ఓ పంజాబీ మ్యూజిక్ వీడియోలోనూ నటించాను. అది ఆగస్టు 7న విడుదల కానుంది" అని అవికా పేర్కొన్నారు. ఇక, ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి హోస్ట్ చేస్తున్న 'ఖత్రోన్ కే ఖిలాడీ 15' ప్రస్తుతం జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.



### మౌళి కొత్త సినిమా

## 'దొంగ నా కొడకా'

'నైన్టీస్', 'లిటిల్ హార్ట్స్' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న మౌళికి బ్యాక్ టు బ్యాక్ విజయాలతో వరుస ఆఫర్లు వస్తున్నాయి. తాజాగా కొత్త దర్శకుడు శ్రీను కంబాలతో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో ఒక కొత్త చిత్రం చేస్తున్నారు. 'దొంగ నా కొడకా' పేరుతో రూపొందుతున్న ఈ క్రైమ్ కామెడీ చిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది. చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌లను నేడు హైదరాబాద్‌లోని ఒక కళాశాలలో యూనిట్ ఆవిష్కరించనుంది. సుస్మితా షెన్ కథానాయికగా నటిస్తుండగా, సూర్య బాలాజీ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. చిత్రం విడుదల తేదీతో పాటు మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలో అధికారికంగా వెల్లడించనున్నారు.





## రజనీ కోసమే రూల్ బ్రేక్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. సూపర్ స్టార్ రజనీకాంత్‌పై ఆయన చూపిన అభిమానానికి నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'జైలర్-2'లో అతిథి పాత్ర ఎందుకు చేయాల్సి వచ్చిందో ఇటీవల ఓ కార్యక్రమంలో సేతుపతి వెల్లడించారు. "నేను ఇతర సినిమాల్లో అతిథి పాత్రలు చేయడం మానేశాను. కేవలం సూపర్ స్టార్ రజనీకాంత్ కోసమే ఈ రూల్ బ్రేక్ చేశాను. పోస్టర్‌పై ఆయనతోపాటు నా ఫోటో ఉంటే సహజంగానే అందరి దృష్టి ఆయనపైనే ఉంటుంది, నన్ను ఎవరూ పెద్దగా గమనించరు. కానీ ఇతర చిత్రాల్లో క్యామియో చేసినప్పుడు నాకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు, అది నేను హీరోగా నటిస్తున్న సినిమాలపై ప్రభావం చూపుతుంది. అందుకే క్యామియోలు చేయకూడదని నిర్ణయించుకున్నాను" అని ఆయన స్పష్టం చేశారు. గతంలో రజనీ నటించిన 'పేట'లో సేతుపతి ప్రతినాయకుడిగా మెప్పించారు. ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన 'జైలర్'కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రానికి నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.



## దీపిక క్యూట్ వీడియో

బాలీవుడ్ అగ్రకథానాయిక దీపికా పదుకొణె మరోసారి తల్లి కాబోతున్న సంగతి తెలిసిందే. తన రెండో సంతానం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆమె, తాజాగా తన ప్రెగ్నెన్సీకి సంబంధించిన ఓ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకున్నారు. గర్భవతిగా ఉన్నప్పటికీ తల్లులు తమ మొదటి బిడ్డను ఎత్తుకోవడాన్ని చూపించే ఓ రీల్‌ను షేర్ చేసిన దీపిక, "నా ప్రెగ్నెన్సీ ప్రయాణం అంతా ఇలాగే సాగుతోంది" అని క్యాప్షన్ ఇచ్చారు. వ్యక్తిగత విషయాలను ఎక్కువగా బయటపెట్టని దీపిక, అప్పుడప్పుడూ ఇలాంటి పోస్ట్‌లతో అభిమానులను అలరిస్తుంటారు. ప్రస్తుతం మొదటి బిడ్డతో సమయం గడుపుతూనే, రెండో బిడ్డకు స్వాగతం పలికేందుకు కుటుంబానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. మరోవైపు, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్', 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ నుంచి దీపిక తప్పుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. ప్రెగ్నెన్సీ కారణంగా రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానన్న షరతే ఇందుకు కారణమని తెలుస్తోంది. 'కల్కి' తొలి భాగంలో నటించిన దీపిక, కొన్ని కారణాలవల్ల సీక్వెల్‌లో లేరని నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ఇటీవల వెల్లడించింది.



## ఓటీటీకి 'కాక్‌టెయిల్2'

షాహిద్ కపూర్ హీరోగా, రష్మిక, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'కాక్‌టెయిల్-2' హోమీ అదజానియా దర్శకత్వంలో రూపొందింది. జూన్ 19న థియేటర్లలో విడుదలైన ఈ ట్రయాంగిల్ లవ్ స్టోరీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు ఈ చిత్రం సిద్ధమైంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఆగస్టు 14నుంచి స్ట్రీమింగ్ కానుంది. 2026లో విడుదలై తొలి వీకెండ్‌లో రూ.50 కోట్లు దాటిన హిందీ చిత్రాల్లో 'కాక్‌టెయిల్-2' ఒకటిగా నిలిచింది.

